షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL/2023/89152

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక

సంపుటి : 1 సంచిక : 344 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ శనివారం 2 నవంబర్ 2024 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 343 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Satueday 2 Novmbar 2024 PAGES : 8 PRICE : 5/-

# డ్వాక్రా సంఘాలకు పూర్వవైభవం తీసుకొస్తాం

## ఉచిత గ్యాస్ సిలిండర్‌కు డబ్బు కట్టే అవసరం లేకుండా చూస్తాం

### ఉచిత గ్యాస్ పథకం ప్రారంభించి.. లబ్దిదారుడి ఇంట టీ పెట్టిన సీఎం చంద్రబాబు



- శ్రీకాకుళం జిల్లా ఈదుపురంలో దీపం-2 సభ
- ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం ప్రారంభించిన సీఎం చంద్రబాబు
- సిలిండర్ కు డబ్బు కట్టిన 48 గంటల్లోనే రిఫండ్ అవుతుందని వెల్లడి

**శ్రీకాకుళం**

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఇవాళ శ్రీకాకుళం జిల్లా ఈదుపురంలో ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం (దీపం-2) ప్రారంభించిన అనంతరం సభకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ... అస్తవ్యస్తంగా మారిన రాష్ట్రాన్ని అందరం కలిసి పోరాడి కాపాడుకున్నామని అన్నారు. ఆడబిడ్డల కోసం ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందిస్తున్నామని చెప్పారు. ఇంటిని సమర్థంగా నడిపించే శక్తి ఆడబిడ్డలకు ఉందని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో 50 శాతం మంది ఆడబిడ్డలు ఉన్నారని, వారంతా ఆత్మగౌరవంతో బతకాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యం అని సీఎం చంద్రబాబు ఉద్ఘాటించారు. నాడు రాజకీయాల్లో మహిళలకు ఎన్టీఆర్ రిజర్వేషన్లు తీసుకువచ్చారని వెల్లడించారు. మహిళల్లో శక్తిసామర్థ్యాలకు కొదవలేదని, అందుకే నాడు డ్వాక్రా సంఘాలు తీసుకువచ్చామని చెప్పారు. దీపం పథకం కింద గ్యాస్ సిలిండర్లు ఇచ్చామని, అప్పట్లోనే 59 లక్షల గ్యాస్ సిలిండర్లు ఇచ్చామని వివరించారు. ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకంపై ఎవరూ అపోహ పెట్టుకోవద్దని స్పష్టం - మిగతా3లో



# టీటీడీ నూతన పాలక మండలి

## కొత్తగా బీజేపీ నేతకు చోటు

### శ్రీకాళహస్తి ఆలయ ఈవోగా బాపిరెడ్డి నియామకం

**అమరావతి**

టీటీడీ నూతన పాలక మండలిలో మరో సభ్యుడికి ఏపీ ప్రభుత్వం చోటు కల్పించింది. బీజేపీ నేత భానుప్రకాశ్‌రెడ్డికి పాలక సభ్యుడిగా దేవాదాయ శాఖ చేర్చింది. ఇప్పటికే టీటీడీ చైర్మన్‌గా బీఆర్ నాయుడిని నియమిస్తూ.. 24 మంది సభ్యులతో కూడిన పాలక మండలిని ఏపీ దేవాదాయ శాఖ ప్రకటించింది. తాజాగా ఇందులో భానుప్రకాశ్ రెడ్డి పేరును చేర్చడంతో పాలకమండలి సభ్యుల సంఖ్య 25కి చేరింది. పాలకమండలిలో ఎక్స్‌అఫిషియో సభ్యులుగా దేవాదాయ శాఖ కార్యదర్శి, దేవాదాయ శాఖ కమిషనర్, తుడా చైర్మన్, టీటీడీ ఈవో కొనసాగనున్నారు.

శ్రీకాళహస్తి ఆలయ ఈవోగా బాపిరెడ్డి నియామకం

శ్రీకాళహస్తి ఆలయ ఈవోగా బాపిరెడ్డి నియమితులయ్యారు. డిప్యూటీ కలెక్టర్‌గా ఉన్న బాపిరెడ్డిని డిప్యూటేషన్‌పై బదిలీ చేసి ఈవోగా నియమించింది.




## 'వర్డ్ ఆఫ్ ది ఇయర్ 2024'గా

# కొత్త పదం 'బ్రాట్'

- విశ్వాసం, స్వతంత్రత, సుఖాలు కోరుకునే వైఖరి అనే అర్థాలిస్తున్న పదం
- 2024లో ఎక్కువ మాట్లాడుతున్న పదాల్లో ఒకటని పేర్కొన్న కాలిన్స్ డిక్షనరీ
- యూకే సింగర్ చార్లీ ఆల్బమ్‌లో వాడిన పదానికి డిక్షనరీలో చోటు

# స్వామి మీద ఆనా.. వారి సంగతి తేలుస్తా

- వైసీపీ నేతలకు చింత చచ్చినా పులుపు చావలేదు
- వైసీపీ వాళ్లకు ఇంకా తిమ్మిరి తగ్గలేదు..
- ఆ చట్టం ఈలోపే చూపిస్తాం: డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్
- ఐఎస్ జగన్నాథపురంలో దీపం-2 సభ
- హాజరైన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్
- వైసీపీ సోషల్ మీడియా హ్యాండిల్లపై నిశిత పర్యవేక్షణ ఉంటుందని వెల్లడి
- 14 ఏళ్ల కిందట వెలిగించిన దీపం ఫలితం నేడు కనిపించింది: పవన్ కల్యాణ్
- 2009 ఎన్నికలు అయిపోయాక అగమ్యగోచరంగా మారిందని వెల్లడి
- సామాజిక మాధ్యమాల్లో ఆడబిడ్డలను కించపరిస్తే ఊరుకునేది లేదు



**ఏలూరు**

డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఐఎస్ జగన్నాథపురంలో ఏర్పాటు చేసిన దీపం-2 సభలో వైసీపీపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. వైసీపీ వాళ్లకు ఇంకా తిమ్మిరి తిమ్మిరిగానే ఉందని అన్నారు. ప్రతి వైసీపీ సోషల్ మీడియా హ్యాండిల్ పై నిశిత పర్యవేక్షణ ఉంటుందని హెచ్చరించారు. మీరు చేసే ప్రతి వ్యాఖ్యను టైమ్ స్టాంప్ తో సహా, ఎవడు ఏం మాట్లాడుతున్నాడు, ఆడబిడ్డలపై ఎలాంటి దూషణలకు పాల్పడుతున్నాడు, టీవీల్లో ఏం మాట్లాడుతున్నారు... ఇలా అన్నింటికీ ఆధారాలు ఉన్నాయి అని పవన్ స్పష్టం చేశారు. సోషల్ మీడియాను వేదికగా చేసుకుని ఆడబిడ్డలపై నీచంగా మాట్లాడుతున్నారు... అందరినీ గుర్తిస్తున్నాం... ఎవరూ ఎక్కడికీ పోలేరు... ఇలాంటి వాళ్ల కోసమే డిజిటల్ ప్రైవసీ చట్టం వస్తోంది... - మిగతా3లో



## ఏపీలో కూటమి ప్రభుత్వ కుట్రకు

# పోలవరం బలి

- మాజీ మంత్రి అంబటి
- చంద్రబాబు సీఎం అయ్యాక పోలవరానికి విఘాతం కలుగుతుంది
- గతంలో చంద్రబాబు పోలవరం ప్రాజెక్టు డయాఫ్రమ్ వాల్‌ను సరైన విధానంగా నిర్మించక పోలవరం పనులు పూర్తికాలేదు

**అమరావతి**

కూటమి ప్రభుత్వం కుట్రతో ఏపీకి జీవనాడిగా ఉన్న పోలవరం ప్రాజెక్టు బలి కాబోతుందని వైసీపీ నాయకుడు, మాజీ మంత్రి అంబటి రాంబాబు ఆరోపించారు. తాడేపల్లి వైసీపీ కార్యాలయంలో శుక్రవారం మీడియాతో మాట్లాడారు. చంద్రబాబు సీఎం అయ్యాక పోలవరానికి విఘాతం కలుగుతుందని, ఆ ప్రాజెక్టుకు ఉరి ఖాయమని అన్నారు. గతంలో చంద్రబాబు పోలవరం ప్రాజెక్టు డయాఫ్రమ్ వాల్‌ను సరైన విధానంగా నిర్మించక పోలవరం పనులు పూర్తికాలేదని అన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన - మిగతా3లో




## అక్టోబరులో రికార్డ్ స్థాయిలో

# జీఎస్టీ వసూళ్లు

- రూ.1.87 లక్షల కోట్లుగా నమోదు
- గత ఏడాదితో పోలిస్తే పోలిస్తే 8.9 శాతం, గత నెలతో పోలిస్తే 8.1 శాతం వృద్ధి నమోదు
- రూ.33,821 కోట్లు సీజీఎస్టీ, రూ.41,864 కోట్లు ఎస్‌జీఎస్టీ, రూ.99,111 కోట్లు ఐజీఎస్టీ రూపంలో వసూలు
- 2024లో ఇప్పటి వరకు నమోదైన వసూళ్లు రూ.12.74 లక్షల కోట్లు

# వైసీపీ మునిగిపోయిన నావ..

- దోచుకున్న ఆస్తులను కాపాడుకునేందుకే జగన్ ఆరాటం: గంటా శ్రీనివాసరావు
- వైసీపీలో ఒకరిద్దరు కూడా మిగలడం కష్టమని ఎద్దేవా
- భవిష్యత్తులో అన్న క్యాంటీన్లలో ఫ్రీగా భోజనం పెట్టాలనే ఆలోచన ఉందన్న గంటా
- స్టీల్‌ప్లాంట్ అంశంలో చిత్తశుద్ధితో ఉన్నామని వెల్లడి
- విశాఖకు మరిన్ని ఐటీ కంపెనీలు వచ్చేలా మంత్రి లోకేశ్ కృషి చేస్తున్నారంటూ వ్యాఖ్య



షణ్ముఖ వెలుగు

ePaper
www.shanmukhavelugu.com



# డ్వాక్రా సంఘాలకు పూర్వవైభవం తీసుకొస్తాం





-మొదటిపేజీ తరువాయి

చేశారు. గ్యాస్ సిలిండర్ కు చెల్లించిన డబ్బు 48 గంటల్లోనే లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో రిఫండ్ అవుతుందని వెల్లడించారు. మున్ముందు గ్యాస్ సిలిండర్ కు డబ్బు చెల్లించాల్సిన అవసరం లేకుండా చూస్తామని అన్నారు. ఆర్థిక సమస్యలు ఉన్నప్పటికీ పథకాలు అమలు చేస్తున్నామని చంద్రబాబు స్పష్టం చేశారు.

రాష్ట్రంలో 64 లక్షల మందికి పింఛన్లు ఇస్తున్నామని, అందుకోసం రూ.2,729 కోట్లు ఖర్చు చేస్తున్నామని వెల్లడించారు. అన్ని రాష్ట్రాల కంటే మనమే ఎక్కువ పింఛను ఇస్తున్నామని అన్నారు. అంతేగాకుండా, పింఛను మొత్తాన్ని మూడు నెలలకు ఒకసారి కూడా తీసుకోవచ్చని చెప్పారు. పెన్షన్ ఎవరు ఆపినా నిలదీయండి... పెన్షన్ మీ హక్కు అని చంద్రబాబు ఉద్ఘాటించారు. పెన్షన్ డబ్బును ఇంటి వద్దే గౌరవంగా ఇవ్వాలని ఆదేశించానని తెలిపారు.

గతంలో కేంద్రం ఇచ్చిన నిధులను వైసీపీ ప్రభుత్వం దారిమళ్లించిందని చంద్రబాబు ఆరోపించారు. ప్రభుత్వంలో ఉన్న వారు జవాబుదారీతనంతో ఉండాలని, కానీ వైసీపీ హయాంలో ఉన్నతాధికారులను బెదిరించిన దాఖలాలు చూశామని అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో ఎమ్మార్వో ఆఫీసులనే తాకట్టు పెట్టారని మండిపడ్డారు.

తాము అధికారంలోకి వచ్చిన తర్వాత మద్యం, ఇసుక విధానాలను ప్రక్షాళన చేశామని సీఎం చంద్రబాబు చెప్పారు. ఉచిత ఇసుక విధానంలో జోక్యం చేసుకోవద్దని ఇంతకుముందే చెప్పానని, ఇసుకలో అక్రమాలకు పాల్పడితే పీడీ చట్టం కింద అరెస్ట్ చేస్తామని హెచ్చరించారు. రాష్ట్రంలో నాసిరకం మద్యం ఉండదు, బెల్టు షాపులు ఉండవు అని స్పష్టం చేశారు. పోలవరం ప్రాజెక్టులో కొత్త డయాఫ్రం వాల్ నిర్మిస్తున్నామని తెలిపారు.

ఇక, విశాఖ ఉక్కు పరిశ్రమను పరిరక్షిస్తామని హామీ ఇచ్చామని, ఆ దిశగా తమ కృషి ఫలిస్తోందని చెప్పారు. విశాఖ రైల్వే జోన్ కు మార్గం సుగమం చేశామని, విశాఖ రైల్వే జోన్ కు రేపో, ఎల్లుండో భూమిపూజ జరుగుతుందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. టెక్కలి లేదా పలాసతో ఎయిర్ పోర్టు నిర్మాణం చేపడతామని, మూలపేటలో 10 వేల ఎకరాలతో ఇండస్ట్రియల్ కారిడార్ నిర్మిస్తామని వెల్లడించారు.



రాష్ట్రంలో అర్హులైన వారందరికీ ఇళ్లు, రేషన్ కార్డులు, పెన్షన్లు అందజేస్తామని తెలిపారు. నిరుద్యోగ యువత కోసం మెగా డీఎస్సీ ప్రకటించామని, భారీ ఎత్తున పరిశ్రమలు తీసుకువచ్చేందుకు శ్రమిస్తున్నామని చెప్పారు. ఆకాశమే హద్దుగా యువతను ప్రోత్సహిస్తామని, అదే సమయంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే వారు కూడా ముందుకు రావాలని సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు. ఇక, రేపటి నుంచి రాష్ట్రంలో రోడ్ల గుంతలు పూడ్చే కార్యక్రమం చేపడుతున్నామని అన్నారు.

### ఉచిత గ్యాస్ పథకం ప్రారంభించి.. లబ్దిదారుడి ఇంట టీ పెట్టిన సీఎం చంద్రబాబు

శ్రీకాకుళం, నవంబర్ 01: ఆంధ్రప్రదేశ్‌లో ఉచిత గ్యాస్ సిలిండర్ పథకం శుక్రవారం ప్రారంభమైంది. దీపం 2.0లో భాగంగా ఉత్తరాంధ్రలోని శ్రీకాకుళం జిల్లా ఇచ్చాపురం మండలంలోని ఈదుపురంలో లబ్దిదారులుకు ఉచిత గ్యాస్ సిలిండర్‌ను సీఎం చంద్రబాబు స్వయంగా అందజేశారు. అనంతరం లబ్దిదారుడి వంటింట్లోకి వెళ్లి సీఎం చంద్రబాబు గ్యాస్ స్టవ్ వెలిగించి.. టీ పెట్టారు. ఆ తర్వాత ఆ టీని పౌర సరఫరాల శాఖ మంత్రి నాందెడ్ల మనోహార్, కేంద్ర పౌర విమానాయాన శాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడుతో కలిసి సీఎం చంద్రబాబు తాగారు. మరోవైపు సీఎం చంద్రబాబు తన నివాసానికి వచ్చి స్వయంగా ఉచిత గ్యాస్ సిలిండర్ పథకంలో భాగంగా సిలిండర్ అందజేయడం పట్ల లబ్దిదారుడి కుటుంబం ఆనందం వ్యక్తం చేసింది.

ఇటీవల జరిగిన ఎన్నికల్లో తాము అధికారంలోకి వస్తే..



సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తామంటూ పార్టీ మేనిఫెస్టోలో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు పొందు పరిచారు. ఆ క్రమంలో కూటమి ప్రభుత్వానికి ఓటరు పట్టం కట్టాడు. దాంతో సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసేందుకు కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తుంది. అందులోభాగంగా శుక్రవారం ఉచిత గ్యాస్ సిలిండర్ పథకాన్ని ప్రభుత్వం ప్రారంభించింది. అయితే ఈ ఉచిత గ్యాస్ కోసం రాష్ట్రంలో బుధవారం నుంచి బుకింగ్స్ ప్రారంభమైన సంగతి తెలిసిందే. దీపం-2 పథకంలో భాగంగా ఈ ఉచిత సిలిండర్లను ప్రభుత్వం అందిస్తుంది. ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇవ్వనున్నారు. దీంతో పేదలపై గ్యాస్ భారం తగ్గుతుందని కూటమి ప్రభుత్వం భావిస్తోంది. ఈ మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లను 4 నెలలకు ఒకటి చొప్పున లబ్దిదారులకు పంపిణీ చేయనున్నారు. ఇక రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు ఈ పథకాన్ని ప్రారంభించారు.

# స్వామి మీద ఆనా.. వారి సంగతి తేలుస్తా

-మొదటిపేజీ తరువాయి

అది ఎలా పనిచేస్తుందో ఈలోపే మీకు చూపిస్తాం... ఎవరు తప్పు చేసినా వారిపై క్రిమినల్ రికార్డు ఉంటుంది.... అందుకే, ముందుగా చెబుతున్నాను అంటూ వివరించారు. సనాతన ధర్మంపై ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కీలక వ్యాఖ్యలు చేశారు. సనాతన ధర్మంపై రకరకాలుగా కొంతమంది మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఈ నేలపై అందరూ నివసిస్తున్నారని.. తాను అన్ని మతాలను గౌరవిస్తానని స్పష్టం చేశారు. ఇవాళ(శుక్రవారం) ఏలూరులో పవన్ కళ్యాణ్ పర్యటించారు. ఈ సందర్భంగా మీడియాతో పవన్ కళ్యాణ్ మాట్లాడారు. మన సనాతన ధర్మాన్ని, హిందూ దేవాలయాలకు వెళ్లినపుడు కొన్ని విలువలు పాటించాలని సూచించారు. ఐయస్ జగన్నాధపురంలోనే మన సనాతన ధర్మం ప్రపంచానికి దిక్సూచిగా ఉండాలని దీక్ష చేపట్టానని గుర్తుచేశారు. సనాతన ధర్మం ఉంటే తప్పా.. ఈ దేశం నిలబడదని ఉద్ఘాటించారు. హైందవ ధర్మాన్ని, హిందూ ధర్మాన్ని కించపరిచేలా సోషల్ మీడియాలో పోస్టులు పడితే, సహించేది లేదని పవన్ కళ్యాణ్ వార్నింగ్ ఇచ్చారు. సనాతన ధర్మ పరిరక్షణ విభాగాన్ని జనసేన పార్టీ తరపున ప్రారంభిస్తున్నామని తెలిపారు. "నారసింహ వారాహి గణం" సనాతన ధర్మ పరిరక్షణ పేరుతో ఏపీ, తెలంగాణాలో ప్రారంభిస్తున్నామని వెల్లడించారు. ఏపీ ఇబ్బందుల్లో ఉన్నప్పుడు.. ప్రజా హక్కులను కాలరాస్తున్న సమయంలో ప్రజల వెంట కూటమి నాయకులు ఉన్నారని చెప్పారు. దీపం ఉచిత సిలిండర్లు కోటి ఎనిమిది లక్షల మందికి ఇవ్వబోతున్నామని పవన్ కళ్యాణ్ ప్రకటించారు.

### ఎర్ర కండువా వేసుకుని ఎదురొడ్డి పోరాడాం..

"జగన్ ప్రభుత్వం కంటే కూటమి ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు బాగా చేసి చూపిస్తున్నాం. డబ్బు దోచుకుని, దాచుకునే నేతల్లా మనం చేయడం లేదు . ఎర్ర కండువా



వేసుకుని ఎదురొడ్డి నిలిస్తే ఈ ప్రభుత్వం వచ్చింది. ఈ విజయం మీది..ఈ కూటమి ప్రభుత్వం మీది. ఐయస్ జగన్నాధపురంలో 14ఏళ్ల క్రితం దీక్ష చేపట్టాను. మా గురువుగారి ఊరి ఇది. 2009 ఎన్నికల తర్వాత అన్నీ కోల్పోయిన తరుణంలో ఇక్కడ ఉన్న స్వామి నేను ఉన్నానంటూ నాకు అండగా ఉన్నారు. ఐయస్ జగన్నాధపురం ఆలయానికి వ్యక్తిగతంగా ఏమీ చేయలేదు. ఆలయాన్ని ఏ విధంగా అభివృద్ధి చేయాలనే విషయంపై అధికారులతో చర్చించాను. ఆలయాన్ని నాలుగున్నర కోట్లతో వివిధ రకాలుగా అభివృద్ధి చేస్తాం. చాలా పవిత్రమైన ఈ ఆలయానికి దేశం మొత్తం రావాలి. ఈ ఆలయాన్ని పర్యాటక, ఆధ్యాత్మిక కేంద్రంగా మార్చుతాము" అని పవన్ కళ్యాణ్ వ్యాఖ్యానించారు.

### త్రికరణ శుద్ధిగా పనిచేస్తున్నాం..

"ఏ పని అయినా అవుతుందో లేదో అధికారులతో చర్చించిన తర్వాత ప్రజలకు మాట ఇస్తాను. ప్రతీ ఏడాది నిరుద్యోగ యువతకు డీఎస్సీ విడుదల చేయాలని మంత్రివర్గ సమావేశంలో చర్చించాం .వైసీపీ నేతలకు చింత చచ్చినా పులుపు చావలేదు. వైసీపీకి 11సీట్లువచ్చినా విమర్శలు మానలేదు. మూడు నెలలుగా వైసీపీ నేతలకు నోరు ఎక్కువైంది. ఇది మంచి ప్రభుత్వమే కానీ, మెత్తని ప్రభుత్వం కాదు. మీకు యుద్ధమే కావాలనుకుంటే సిద్ధమే.. కానీ అభివృద్ధికి ఉపయోగపడే యుద్ధం కావాలి. ఆడబిడ్డలకు ఆపద కలిగించినా, చాలా తీవ్రంగా పరిగణిస్తాం. నేరాలు పెరిగాయి, శిక్షలు తగ్గాయి. పోలీసులకు డిజిటల్ క్రైమ్ యాక్టు తీసుకురాబోతున్నాం" అని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు.

### షర్మిలకు రక్షణ కల్పిస్తాం...

"జగన్ సోదరి వైఎస్ షర్మిల ప్రాణాలకు రక్షణ కావాలని కూటమి ప్రభుత్వాన్ని కోరితే.. ఆమె అన్నలా కాకుండా మేము రక్షణ కల్పిస్తామని హామీ ఇచ్చాం. సంఘ విద్రోహ శక్తులు గొడవలు సృష్టిస్తే, మీరు గట్టిగా ఉండాలి. అవి కుల ఘర్షణలు అయినా, మత ఘర్షణలు అయినా పోరాడాలి. వైసీపీ పాలకులు దేశ సమగ్రతకు నష్టం కలిగించినా, మత , కుల ఘర్షణలు సృష్టిస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయి. పాఠశాలలు, కాలేజీలు, హాస్టళ్లలో ఆడబిడ్డల సంరక్షణ బాధ్యతలు పాఠశాలల మేనేజ్‌మెంట్, ప్రిన్సిపాల్స్‌వే. వైసీపీ నేతలు ఆడబిడ్డలను విమర్శించి మాట్లాడిన ప్రతీ మాట రికార్డు అవుతుంది" అని పవన్ కళ్యాణ్ వెల్లడించారు.

### పోలీసులకు వార్నింగ్..

" వైసీపీ నేతల మీద చర్యలు తీసుకునేటప్పుడు.. వారు రోడ్డెక్కితే, కాళ్లు చేతులు విరగొట్టి మూల కూర్చోబెడతాం. మొన్నటి ఎన్నికల్లో ఈవీఎంలు మోసం చేశాయని వైసీపీ నేతలు అంటున్నారు. వైసీపీకి 151 సీట్లు వచ్చినప్పుడు ఏమీ అనలేదు. వైసీపీకి 11 సీట్లు వస్తే మాత్రం ఈవీఎంలు మోసం చేశాయంటున్నారు. కొందరు పోలీసులు విధి నిర్వహణలో సీరియస్‌గా లేరు. సరిగ్గా పనిచేయడం లేదు. ఆ అంటే ఆ ప్రభుత్వంలో కేసులు పెట్టేవారు.. ధర్మబద్ధంగా మేము చెబుతుంటే పనిచేయడం లేదు. పోలీసులకు హనీమూన్ అయిపోయింది.. సరిగ్గా పనిచేయాలి. ఐయస్ జగన్నాధపురంలో మట్టిని విచ్చలవిడిగా తవ్వేశారు.. దానిపై అధికారులను నివేదిక అడిగాను" అని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.

# ఆరునే డీఎస్సీ నోటిఫికేషన్

**ఏలూరు :** ఏపీలో ఎన్నికల వాగ్దానాలను నెరవేర్చే దిశగా కూటమి సర్కార్ వడివడిగా అడుగులేస్తోంది. ఇప్పటికే ఉచిత గ్యాస్, ఇసుక, అన్న క్యాంటీన్ల విషయంలో ప్రజాదరణ పొందుతున్న కూటమి ప్రభుత్వం నిరుద్యోగులకు తీపి కబురు అందించింది. చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేశాక తొలి సంతకం మెగా డీఎస్సీ పైనే పెట్టారు. తాము అధికారంలోకి వస్తే నిరుద్యోగులకు ఉద్యోగం కల్పిస్తాం అని ప్రచారం చేశారు. పైగా బాబు వస్తే జాబు గ్యారెంటీ అనే ప్రచారం బాగా పాపులర్ అయింది. ఆ నినాదంతోనే కూటమి సర్కార్ ఉద్యోగాల కల్పనపై దృష్టి సారించారు. మెగా డీఎస్సీ కి నోటిఫికేషన్ ఇచ్చేందుకు చంద్రబాబు సర్కార్ సిద్ధమయింది 6న మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ఇస్తున్నట్లు కీలక ప్రకటన చేశారు. 16 వేల మూడువందల నలభై ఏడు పోస్టులతో నోటిఫికేషన్ విడుదల కానున్నట్లు విద్యాశాఖ అధికారులు చెబుతున్నారు. నోటిఫికేషన్ ప్రక్రియ నుంచి పరీక్షల నిర్వహణ, పోస్టింగుల ప్రక్రియ ఇవన్నీ కలిసి దాదాపు నాలుగు నెలల పరిధిలోగా మెగా డీఎస్సీని విజయవంతంగా పూర్తిచేయాలని కూటమి ప్రభుత్వం భావిస్తోంది. 2025-26 సంవత్సరానికి గాను అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయ నియామక ప్రక్రియ పూర్తి చేసి..విద్యార్థులకు మంచి విద్యను అందించాలనే లక్ష్యంతో ఈ మెగా డీఎస్సీ ప్రక్రియ చేపట్టనున్నారు. ఇప్పటికే అన్ని జిల్లాలు, మండలాలవారీగా ఉపాధ్యాయ ఖాళీల వివరాలను సేకరించి మొత్తం ఎన్ని ఖాళీలు భర్తీ చేయాలో ప్రభుత్వానికి నివేదిక అందించింది విద్యాశాఖ. సంబంధిత పోస్టులకు రిజర్వేషన్లు ఎలా అమలుచేయాలి..న్యాయపరమైన ఇబ్బందులు లేకుండా సవ్యంగా మెగా డీఎస్సీని నిర్వహించేలా విద్యాశాఖ అధికారులు కసరత్తు చేశారు. టెట్ పరీక్ష ఫలితాలను నవంబర్ 2న విడుదల చేయనున్నారు. ఇప్పటికే దీనికి సంబంధించిన ఫైనల్ కీ విడుదలయింది.

## ఏపీలో కూటమి ప్రభుత్వ కుట్రకు పోలవరం బలి

-మొదటిపేజీ తరువాయి

తరువాత పోలవరాన్ని గాడిలో పెట్టామని పేర్కొన్నారు. మళ్లీ చంద్రబాబు అధికారంలోకి రావడంతో పోలవరాన్ని పాతర వేయనున్నాడని ఆరోపించారు. పక్క రాష్ట్రాల ఒత్తిడితో పోలవరం ఎత్తు తగ్గిస్తున్నారని దుయ్యబట్టారు. ప్రత్యేక హోదా కన్నా ప్రత్యేక ప్యాకేజీ ముఖ్యమని కేంద్రంతో ఒప్పందం చేసుకున్న చంద్రబాబు పోలవరం ప్రాజెక్టును గంగలో కలుపనున్నారని విమర్శించారు. పోలవరానికి రూ. 12,157 కోట్లు కేంద్ర నిధుల విడుదలకు గత వైసీపీ ప్రభుత్వమే కారణమని తెలిపారు. ఈ ప్రాజెక్టుకు కేంద్రం విడుదల చేసిన అడ్వాన్స్ నిధులను డైవర్ట్ చేశారని ఆరోపించారు.

## వైసీపీ మునిగిపోయిన నావ

ఏపీ మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డిపై టీడీపీ నేత, మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు మరోసారి తీవ్ర విమర్శలు గుప్పించారు. దోచుకున్న ఆస్తులు కాపాడుకునేందుకే జగన్ తాపత్రయం పడుతున్నారని దుయ్యబట్టారు. ఇక వైసీపీ మునిగిపోయిన నావ అని, ఒకరిద్దరు కూడా ఆ పార్టీలో మిగలడం కష్టమని ఎద్దేవా చేశారు. వాలంటీర్లు లేకుండా పింఛన్ల పంపిణీ సాధ్యం కాదన్న వైసీపీ నేతలు ఇప్పుడు ఏం అంటారని ప్రశ్నించారు. వైజాగ్‌లోని తన నివాసంలో గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. ఇంకా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో అధ్వాన రోడ్లపై దృష్టిసారించాం. అభివృద్ధికి శ్రీకారం చుడుతున్నాం. భవిష్యత్తులో అన్న క్యాంటీన్లలో ఫ్రీగా భోజనం పెట్టాలనే ఆలోచన ఉంది. స్టీల్‌ప్లాంట్ అంశంలో చిత్తశుద్ధితో ఉన్నాం. విశాఖపట్నంకు మరిన్ని ఐటీ కంపెనీలు వచ్చేలా మంత్రి లోకేశ్ కృషి చేస్తున్నారు అని గంటా శ్రీనివాసరావు తెలిపారు.

## సేఫ్ జోన్ కోసం విడుదల రజనీ పాట్లు

**గుంటూరు :** వైసీపీని వీడే ఆలోచనలో ఆ మాజీ మంత్రి. ఈ మధ్య జంప్ అయిన నేతలతో లాభియింగ్.. ఎంట్రీకి గ్రీన్ సిగ్నల్ ఇవ్వని ఆ పార్టీ అధినేత. బాబు గారి శిష్యురాలిని అని చెప్పుకున్నారు. ఆయన నాటిన మొక్కను అని గర్వంగా గర్జించారు. తర్వాత జగనన్న ఆదరించిన ఆడపడుచునని సంబరపడిపోయారు. ఐదేళ్లు అధికార పార్టీలో వెలిగిపోయి బీసీ మహిళ నేతగా, మంత్రిగా పార్టీలో ప్రభుత్వంలో ప్రాధాన్యం దక్కించుకుని తన దారి తాను వెతుక్కుంటున్నారట ఆ మాజీ మంత్రి. తగిన గుర్తింపు ఇచ్చిన జగన్‌కు పార్టీకి షాక్ ఇచ్చేందుకు రెడీ అయ్యారట. జనసేనలో చేరేందుకు ప్రయత్నిస్తున్నారట మాజీ మంత్రి చిలకలూరు మాజీ ఎమ్మెల్యే విడుదల రజని.ఇప్పుడు ఫ్యాన్ పార్టీ కంటే అధికార పార్టీలో ఉండడమే బెటర్ అని అనుకుంటున్నారట. అందుకే జనసేన కండువా కప్పుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారట. వైసీపీ అధికారం కోల్పోయినప్పటి నుంచి పార్టీ మారాలని ప్రయత్నాలు బిజీగా ఉన్నారట. విడుదల రజిని అందుకు ఇన్నాళ్లు పరిస్థితులు అనుకూలించకపోవడంతో ఆమె ప్రయత్నాలు వర్కౌట్ కాలేదని తెలుస్తోంది.మొదట్లో విడుదల రజిని బీజేపీలోకి వెళ్తారు అని ప్రచారం జరిగింది. ఇప్పుడు ఆమె జనసేన గూటికి చేరేందుకు ఇంట్రెస్ట్ చూపిస్తున్నారని అంటున్నారు. అయితే, ఈ మధ్య బాలినేని శ్రీనివాస్ రెడ్డి జనసేనలో చేరడంతో విడుదల రజిని జంపింగ్ ఆశలు మళ్లీ చిగురించాయని తెలుస్తోంది. ఆయన ద్వారా జనసేన కండువా కప్పుకునేందుకు ప్రయత్నిస్తున్నారట. అయితే బాలినేని వైసీపీని వీడెందుకు ముందు విడుదల రజిని ఆయనతో సమావేశమయ్యారు.పార్టీ వీడియొద్దని కోరినట్లు ప్రచారం జరిగింది. అయితే, బాలినేని పార్టీ వీడుతారని విడుదల రజినీకి ముందే తెలుసని ఆయనతో పాటే జంప్ కావాలని భావించారని విడుదల రజనిని జాయిన్ చేసుకునేందుకు పవన్ సిద్ధంగా లేరని అంటున్నారు. బాలినేని చేరికకే అన్ని ఆలోచించారని చర్చ ఉంది. అందుకే విడుదల రజిని జాయిన్ చేసుకునేందుకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం లేదని ఈ ప్రచారం జరుగుతోంది. అయినా జనసేనాని ఒప్పించేందుకు పెద్ద ప్రయత్నాలు చేస్తున్నారట విడుదల రజిని.గత ఎన్నికల్లో గుంటూరు నుంచి పోటీ చేసి ఓడిపోవడంతో పాటు రాజకీయ పరిస్థితులు అవినీతి ఆరోపణలతో జంపింగ్ సరైన నిర్ణయం అని భావిస్తున్నారట విడుదల రజిని. రజిని విషయంలో పవన్ అంత పాజిటివ్‌గా లేనట్టు చెప్తున్నారు జనసేన నేతలు. క్లీన్ ఇమేజ్ ఉన్న నేతలనే చేర్చుకుంటామని అంటున్నారట. రజనీపై ఉన్న అవినీతి ఆరోపణలు వివాదాలతో ఆమెను చేర్చుకోవడంపై అంతగా ఆసక్తి చూపడం లేదని అంటున్నారుసైబరాబాద్‌లో నాటిన మొక్కను సార్ అంటూ ఏపీ పాలిటిక్స్‌లో అడుగుపెట్టిన విడుదల రజిని వైసీపీలో చేరాక ఎమ్మెల్యేగా మంత్రిగా గుర్తింపు తెచ్చుకున్నారు. టీడీపీలో ఉండగా చంద్రబాబును పొగడ్తలతో ముంచేత్తిన రజిని వైసీపీలో కూడా జగన్‌పై అంతే స్థాయిలో వీరవిధేయత చాటుకునేవారు. ఈ క్రమంలో రెండున్నరేళ్లపాటు మంత్రిగా పనిచేసే అదృష్టాన్ని దక్కించుకున్నారు. గెలిచిన తొలిసారి మంత్రి అయిన రజిని ఎంత గుర్తింపు తెచ్చుకున్నారో అంతకుమించిన వివాదాల్లో చిక్కుకున్నారు.అవినీతి ఆరోపణలపై పోలీసు కేసులు నమోదు కావడంతో జనసేనలోకి జంప్ సేఫ్ జోన్ లోకి వెళ్లే ప్లాన్ చేస్తున్నారట. చిలకలూరిపేటలో జగనన్న కాలనీలకు సేకరించిన భూములకు చెందిన రైతుల నుంచి కోటి 16 లక్షల రూపాయలను కమిషన్ గా తీసుకున్నారని విడుదల రజనీపై ఆరోపణలు ఉన్నాయి. ఈ భాగోతం బయటపడగానే సర్దుకున్న మాజీ మంత్రి రైతులకు ఆ మొత్తం తిరిగి ఇచ్చేసారని చెబుతున్నారు. దీంతో పోలీసు కేసు నుంచి తప్పించుకున్నారు రజిని.ఎన్నికల ముందు చిలకలూరిపేట టికెట్ ఇప్పిస్తాను అని అప్పటి వైసీపీ ఇన్చార్జి మల్లుల రాజేష్ నాయుడు నుంచి దాదాపు 6 కోట్లు తీసుకున్నారని ఆయన ఆరోపించారు. రాజేష్ కు కొంత మొత్తం తిరిగి ఇచ్చిన ఇంకా డబ్బు రాకపోవడంతో ఆయన చర్యలకు సిద్ధమవుతున్నట్లు ప్రచారం జరుగుతుంది. రాజేష్ నాయుడు ఓవైపు వెంటాడుతూ ఉండగా మరో వైపు చిలకలూరిపేట స్టోన్ క్రషర్ల యజమానులు కొందరు మాజీ మంత్రి విడుదలపై ఏసీబీకి ఫిర్యాదు చేశారు. తమ క్రషర్లు నడపాలంటే ఐదు కోట్లు తనకు ఇవ్వాలని రజిని డిమాండ్ చేశారని లేదంటే 50 కోట్ల జరిమానా విధించేలా విజిలెన్స్ కేసులు నమోదు చేయిస్తానని బెదిరించాలని ఆరోపించారు.దీంతో ఈ కేసులో రజనీపై చర్యలకు రంగం సిద్ధమవుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. పార్టీ అధికారంలో ఉండగా హల్చల్ చేసిన మాజీ మంత్రి విడుదల రజిని అవినీతి వ్యవహారాలతో డిఫెన్స్ లో పడిపోయారట. కేసులు అవినీతి ఆరోపణలు చుట్టుముట్టడంతో జంపింగ్ ఏ సరైన మార్గం అనుకుంటున్నారట. విడుదల రజిని ఎన్నాళ్ళని సైలెంట్‌గా ఉంటాం. జనసేన గూటికి చేరి సేఫ్ జోన్ లో ఉంటే ప్రశాంతతైన దక్కుతుందని అనుకుంటున్నారట మాజీ మంత్రివర్యులు.

## ఏ ప్రభుత్వం ఉన్నా.... కేతిన్ దేశాయ్ కు మాత్రం

**తిరుమల :** పాలకమండలిలో తెలంగాణ రాష్ట్రానికి చెందిన వారికి కూడా అవకాశం లభించింది. తెలుగుదేశం పార్టీ నుంచి నర్సిరెడ్డికి, జనసేన పార్టీ నుంచి మహేందర్ రెడ్డికి చోటు దక్కింది. తిరుమల తిరుపతి దేవస్థానానికి సంబంధించి గత కొద్దిరోజులుగా వివాదాలు వినిపిస్తున్నా. లడ్డు ప్రసాదం తయారీలో కల్తీ నెయ్యి వాడారని విమర్శలు వచ్చాయి. దీనిపై ప్రభుత్వం సిట్ ను ఏర్పాటు చేసింది. ఈ ఘటనకు సంబంధించి విచారణ కొనసాగుతోంది. ఈ వివాదంలో తెలుగుదేశం పార్టీ, వైసిపి పరస్పరం విమర్శలు చేసుకున్నాయి. ఏపీలో అధికారం కోల్పోయిన తర్వాత నాడు వైసిపి ఏర్పాటు చేసిన పాలకమండలి రద్దయింది. దీంతో కూటమి ప్రభుత్వం కొత్తగా పాలకమండలిని ఏర్పాటు చేసింది. చైర్మన్ గా బీ ఆర్ నాయుడు పేరును ప్రకటించింది. బి.ఆర్ నాయుడు పేరు ఎప్పటినుంచో ప్రచారంలో ఉన్నప్పటికీ.. ఇటీవల ఆయన కుమారుడి పై మాదకద్రవ్యాల ఆరోపణలు వచ్చాయి. దీనిని సాక్షి మీడియా పదేపదే రాసింది. మాదగ ద్రవ్యాలు స్వీకరించారని ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తి తండ్రికి తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు చైర్మన్ పదవి ఎలా ఇస్తారంటూ సాక్షి మీడియా కథనాల మీద కథనాలు రాసింది. అయితే అవన్నీ పూర్తి నిరాధారమని తేలడంతో బీఆర్ నాయుడు కు లైన్ క్లియర్ అయింది. మొత్తంగా 24 మందితో కూడిన సభ్యులతో తిరుమల తిరుపతి దేవస్థానం నూతన పాలక మండలి ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఫైనల్ చేశారు. బుధవారం సాయంత్రం నూతన పాలక మండలిని ప్రకటించారు.బీఆర్ నాయుడి పేరును చైర్మన్ గా ప్రకటించడం పెద్దగా ఆశ్చర్యం కలిగించకపోయినప్పటికీ.. పాలకమండలిలో ఒక వ్యక్తి పేరు మాత్రం మీడియా వర్గాలను ప్ షాక్ కు గురిచేసింది. ఎందుకంటే గత వైసిపి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు.. నియమించిన పాలకమండలిలో అతడు ఉన్నాడు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఏర్పాటుచేసిన పాలక మండలి లోనూ అతడు సభ్యుడుగా ఉన్నాడు.. ఆ సభ్యుడి పేరు ఆదిత్ దేశాయ్.. అతడు తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి మాజీ సభ్యుడు కేతన్ దేశాయ్ కుమారుడు. కేతన్ దేశాయ్ మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా కు చైర్మన్ గా పనిచేశాడు. అనేక అవినీతి కేసులలో అరెస్ట్ అయ్యాడు. అనేక అక్రమాలకు పాల్పడి రెండుసార్లు పదవి కూడా పోగొట్టుకున్నాడు. చాలా కాలం పట్టు జైల్లో ఉన్నాడు. అయితే అతడు తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలిలో సభ్యుడు కావడం ఏంటని చాలామంది హైకోర్టులో పిటిషన్లు కూడా దాఖలు చేశారు.

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక
ప్రకాశం

# రాజకీయాలకు అతీతంగా ప్రభుత్వ పథకాలు

## రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి





**(షణ్ముఖ వెలుగు బ్యూరో, ప్రకాశం, నవంబర్ 1)**

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల మేరకు పేదప్రజలకు సేవ, సంక్షేమాన్ని అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు రాష్ట్ర సాంఘిక సంక్షేమ, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ, సచివాలయాలు, వాలంటీర్ల శాఖ మంత్రి శ్రీ. డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి చెప్పారు. శుక్రవారం ఒంగోలు సంతపేటలోని బాలాజీ ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ వద్ద నిర్వహించిన "దీపం-2.0" పథకంలో భాగంగా పేదలకు సంవత్సరానికి మూడు వంటగ్యాస్ సిలిండర్లను ఉచితంగా అందించే కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు, జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలకృష్ణ, మేయర్ గంగాడ సుజాత, డిఎస్ఓ ఎస్ పద్మశ్రీ, ఆర్డిఓ లక్ష్మీ ప్రసన్న, ఐఓసిఎల్ అధికారులు కూడా అతిథులుగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సూపర్ సిక్స్ హామీలలో భాగంగా మరో ప్రతిష్టాత్మకమైన దీపం-2.0 పథకాన్ని అమలులోకి తెస్తున్నామన్నారు. ప్రభుత్వం ఏర్పడిన ఈ ఐదు నెలలలో ఇప్పటికే ఎన్.టి.ఆర్. పెన్షన్ల ద్వారా ఆర్థిక ప్రయోజనాన్ని పెంచడంతోపాటు "అన్న క్యాంటీన్ల"ను పునరుద్ధరించామని, ఉచితంగా ఇసుకను అందిస్తున్నామన్నారు. రాజకీయాలకు అతీతంగా అర్హులైన పేదలందరికీ ప్రభుత్వ పథకాలు అందిస్తున్నామన్నారు. ఆర్థిక ప్రయోజనం పొందేందుకు అర్హులందరూ ఈ.కె.వై.సి. చేసుకోవాలని మంత్రి చెప్పారు. టిడ్కో ఇళ్లను కూడా త్వరలోనే లబ్ధిదారులకు పంపిణీ చేస్తామన్నారు. ఎస్.సి. కార్పొరేషన్కు డ్వాక్రా సంఘాలను అనుసంధానం చేసి లబ్ధిదారులకు రుణాలు ఇస్తామన్నారు. సంక్షేమంతోపాటు అభివృద్ధికి కూడా తమ ప్రభుత్వం సమప్రాధాన్యం ఇస్తున్నట్లు మంత్రి చెప్పారు. రోడ్లపై గుంతలను పూడ్చే కార్యక్రమాన్ని (తరువాయి 4లో...)

# చెర్లోపల్లి - చెట్లమీట్ల రహదారిలో నరకయాతన

## అధ్వానంగా గుంతలు పడి దయనీయంగా మారిన రహదారి ఇబ్బందులు పడుతున్న వాహనదారులు

**(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, నవంబర్ 1)**

వర్షాలకు మండలంలోని రహదారులు అధ్వానంగా మారాయి. గత పాలకులు ఐదేళ్లుగా వీటి నిర్వహణను పట్టించుకోకపోవడంతో వీటి రూపు రేఖలే మారిపోయాయి. రాకపోకలకు ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. కొన్నేళ్లుగా మరమ్మత్తులకు నోచుకోలేదు తారు లేచి రాళ్లు లేచి గోతులు ఏర్పడ్డాయి.

**ఏళ్లుగా నిర్వహణకు నోచుకోక....**

బద్వీడు చెర్లోపల్లి, పెగలపాడు వై డి పాడు మీదుగా కుంట జంక్షన్ కు వెళ్లే దారి తారు లేచిపోయి కంకర లేచి అద్వానంగా మారింది. ఏళ్ల తరబడి నిర్వహణ లేకపోవడంతో సుమారు 15 కిలోమీటర్ల మేర ఈ రహదారిలో అడుగడుగున భారీ గుంతలు ఏర్పడ్డాయి. రహదారి అంచులు సైతం ధ్వంసం అయ్యాయి. బద్వీడు చేర్లపల్లి గ్రామంలో సుమారు 1.6 కిలోమీటర్ల మేర ఈ రహదారిలో అడుగడుగున భారీగుంతలు ఏర్పడి, ఎటువైపు ఏ గుంత ఉన్నదో అర్థం కాని దుస్థితి. రహదారికి ఇరువైపులా అంచులు కోతకు గురై ప్రమాదకరంగా మారాయి. అంచులు వెంబడి తారు లేచిపోయి రాళ్లు లేచి గుంతలు మయంగా మారడంతో ఏమాత్రం అశ్రద్ధగా ప్రయాణించిన భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని వాహనాచోదకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిత్యం ఈ రహదారిలో స్కూల్ బస్సులు, రైతులు కిలోమీటర్ దూరం (తరువాయి 4లో...)



# అభివృద్ధి, సంక్షేమ చిరునామాగా ఎన్డీఏ కూటమి

## రాష్ట్రా సాంఘిక సంక్షేమ శాఖ, విభిన్న ప్రతిభావంతులు, వయో వృద్ధుల సంక్షేమశాఖ, సచివాలయం, గ్రామ వాలంటీర్ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి





**(షణ్ముఖ వెలుగు, టంగుటూరు, నవంబర్ 1)**

అభివృద్ధికి, సంక్షేమ చిరునామాగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పని చేస్తున్నదని, రాష్ట్రా సాంఘిక సంక్షేమ శాఖ, విభిన్న ప్రతిభావంతులు , వయో వృద్ధుల సంక్షేమ శాఖ, సచివాలయం, గ్రామ వాలంటీర్ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. శుక్రవారం ఉదయం మండలంలోని కారుమంచి గ్రామంలో పండుగ వాతావరణంలో ఎన్టీఆర్ భరోసా పథకం లబ్దిదారులకు మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి ఫించన్ నగదును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి డా. శ్రీ బాల వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ, ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన వాగ్దానాలను అమలు చేస్తూ అభివృద్ధికి, సంక్షేమానికి చిరునామాగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఇంతకుముందు 3వేల రూపాయలు ఉన్న పెన్షన్ ని 4వేల రూపాయలకు పెంచడం, మూడు నెల బకాయిలు కలిపి మొత్తం 7,000 రూపాయల పెన్షన్ ను గత జులై నెలలో ఇవ్వడం జరిగిందన్నారు. ప్రతి నెలా ఖచ్చితంగా ఎన్టీఆర్ భరోసా కింద సామాజిక భద్రత పెన్షన్ల ను పంపిణీ చేయడం జరుగుచున్నదన్నారు.

(తరువాయి 4లో...)

# త్వరలో రూ.వెయ్యికే ఇసుక...

## ధరలు తగ్గిస్తే ధర్నాలు ఏంటో... విడ్డూరంగా ఉంది
## మూడు సిలిండర్లపై మహిళలందరూ సంతోషంగా ఉన్నారు
## ఖజానా ఖాళీ అయినా....1వ తేదీనే ఫించన్లు అందిస్తున్నాం
## అవ్వాతాతల కళ్లల్లో ఆనందం చూస్తున్నాం
## రాష్ట్రాభివృద్ధి, ప్రజల సంక్షేమమే టీడీపీకి రెండు కళ్లు
## రానున్న ఐదేళ్లలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తాం
## 3వ డివిజన్ ధీనదయాళ్ నగర్‌లో లబ్ధిదారులకి పెన్షన్లు పంపిణీ చేసిన మంత్రి నారాయణ



**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 1)**

ప్రతి నెలా 1వ తేదీనే రాష్ట్రంలో 65 లక్షల మందికే ఫించన్లు అందచేస్తున్న ఘనత సీఎం చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని...రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖామంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తెలిపారు. నెల్లూరు నగరం 3వ డివిజన్ ధీనదయాళ్ నగర్‌లో నవంబరు 1వతేదీ ఫించన్లు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్, టీడీపీ జిల్లా అధ్యక్షులు షేక్ అబ్దుల్ అజీజ్, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, కమిషనర్ సూర్యతేజలతో కలిసి మంత్రి నారాయణ పాల్గొని... లబ్ధిదారులకి ఇంటికెళ్లి ఫించన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ మీడియాతో మాట్లాడుతూ..ప్రతీ నెలా 1వతేదీనే రాష్ట్రంలో 65 లక్షల మందికే ఫించన్లు అందచేస్తున్న ఘనట సీఎం చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు. గత ప్రభుత్వం రాష్ట్ర ఖజానా ఖాళీ చేసి...రూ. 10 లక్షల కోట్లు అప్పులు చేసి వెళ్లిపోయిందని మండిపడ్డారు. అయినప్పటికీ సీఎం చంద్రబాబు ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారమే సూపర్ సిక్స్ ని అమలు చేస్తున్నారన్నారు. మా మీద కోపంతో మాజీ సీఎం జగన్మోహన్‌రెడ్డి ఫించన్లు సక్రమంగా ఇవ్వకుండా సచివాలయాలకు పిలిపించి అవ్వాతాతల్ని నానా ఇబ్బందులకి గురి చేశాడన్నారు. అయితే చంద్రబాబు ప్రభుత్వం మాత్రం ప్రతీ నెలా 1వతేదే ఉదయం 6 గంటలకే పంపిణీ మొదలు పెట్టి...అధికారులు, ప్రజా ప్రతినిధులందరూ కలిసి ఇంటింటికెళ్లి లబ్ధిదారులకి ఫించన్లు అందచేసి 98 శాతం పూర్తి చేస్తున్నామని చెప్పారు. పెన్షన్లు పెంచుతున్నట్లు ఇచ్చిన మాట తప్పకూడదని సీఎం చంద్రబాబు ఖజానా ఖాళీ అయినా...లబ్ధిదారులకి ఫించన్లు అందచేస్తున్నారన్నారు. సంవత్సరం మహిళలకి మూడు సిలిండర్లు ఉచితంగా ఇచ్చేస్తామని చెప్పారని...ఆ కార్యక్రమాన్ని శ్రీకాకుళం సీఎం చంద్రబాబు మధ్యహ్నం 2 గంటలకు ప్రారంభిస్తున్నారని...ఆ తరువాత రాష్ట్ర వ్యాప్తంగా ప్రజాప్రతినిధులు, అధికారులు అందరూ ప్రారంభిస్తారన్నారు. ఈ పథకం అంత త్వరగా అమలు చేయడం పట్ల రాష్ట్రంలోని మహిళలందరూ ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. మహిళలందరూ సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారన్నారు. ప్రతీ నెలా నేనే స్వయంగా వచ్చి ఫించన్లు

4

# కలెక్టర్ ఉత్తుర్వులైతే పాటించాలా?

## ఇదీ రెవెన్యూ తహశీల్దార్‌ల తీరు
## బదిలీ ఉత్తర్వులు ఇచ్చినా రిలీవ్ చేయడంలో నాన్చుడు ధోరణి
## రాజకీయ ఒత్తిళ్ళు వస్తే తప్ప రిలీవ్ చేయని పరిస్థితి

**(షణ్ముఖ వెలుగు బ్యూరో, ప్రకాశం, నవంబర్ 1)**

రెవెన్యూ శాఖతో పాటు జిల్లాలోని అన్ని శాఖలకు బాస్ జిల్లా కలెక్టర్. అయితే జిల్లా కలెక్టర్ జారీ చేసిన బదిలీ ఉత్తర్వులను రెవెన్యూశాఖలోని తహశీల్దార్లు పట్టించుకోవడం లేదని కింది స్థాయి ఉద్యోగుల నుంచి పెద్ద ఎత్తున విమర్శలు వినిపిస్తున్నాయి. గత్యంతరం లేక ఆ కింది స్థాయి సిబ్బంది తహశీల్దార్ ఎప్పుడు తమను రిలీవ్ చేస్తారా అంటూ కొందరు ఎదురు చూస్తున్నారు. మరి కొందరు మాత్రం తమకున్న రాజకీయ పలుకుబడి ఉపయోగించుకుని తాము కోరుకున్న స్థానాలకు వెళ్ళేందుకు రిలీవ్ చేయించుకునేందుకు తహశీల్దార్‌ల పై ఒత్తిడి తెస్తున్నారు. గతంలో ఇలా ఎప్పుడూ జరగలేదని కింది స్థాయి ఉద్యోగులు చెబుతున్నారు. వాస్తవానికి నూతన ప్రభుత్వం వచ్చేందుకు అధికారులు ఎంతో శ్రమించారు. తమ ఓట్లతో పాటు తమకు తెలిసిన వారిని కూడా కూటమి ప్రభుత్వానికి ఓట్లు వేయాలని చెప్పి మరీ ఓట్లు వేయించారు. అయితే అధికారం కూటమిది వచ్చిన తరువాత మాత్రం అధికారుల్లో ఇంకా పాత వాసన పోలేదు. తమను ఎవరు ఏం చేస్తారులే అన్న ధోరణి స్పష్టంగా కనిపిస్తుంది. తమ శాఖ బాస్ ఇచ్చిన ఉత్తర్వుల విషయంలో కూడా వారు నాన్చుడు ధోరణి వ్యవహరిస్తున్నారంటే ఆ తహశీల్దార్లు

4



# రాజకీయాలకు అతీతంగా ప్రభుత్వ పథకాలు







శనివారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా చేపట్టబోతున్నట్లు మంత్రి తెలిపారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని మొత్తం 49 గ్యాస్ ఏజెన్సీల ద్వారా దీపం-2.0 పథకం క్రింద లబ్ధిదారులకు ఉచితంగా గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నామన్నారు. జిల్లాలో ఈ పథకం క్రింద లబ్ధిపొందడానికి 6,70,571 మంది రేషన్ కార్డుదారులను అర్హులుగా గుర్తించినట్లు చెప్పారు. అయితే ఇప్పటి వరకు ఈ.కె.వై.సి. చేయించుకున్న 4,80,711 మంది దీపం-2.0 పథకం క్రింద లబ్ధిపొందడానికి అర్హత కలిగి ఉన్నట్లు చెప్పారు. వీరికి ఐ.ఓ.సి.ఎల్. హెచ్.పి.సి.ఎల్., బి.పి.సి.ఎల్. కంపెనీల ద్వారా సిలిండర్లు పంపిణీ చేస్తామన్నారు. మొదటి విడతలో భాగంగా 31.10.2024 నుంచి 31.03.2025 వరకు ఒక్కో సిలిండరుకు రూ.850ల చొప్పున మొత్తం రూ.40,86,04,350 ల ఆర్థిక ప్రయోజనాన్ని వారి బ్యాంకు ఖాతాలలో జమ చేస్తున్నట్లు వివరించారు. వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి మొదటి ఉచిత సిలిండరును ఏప్రిల్-జూలై, రెండో ఉచిత సిలిండరును ఆగస్ట్-నవంబరు, మూడవ ఉచిత సిలిండరును డిసెంబరు-మార్చి మధ్య కాలంలో బుక్ చేసుకోవాల్సి ఉంటుందన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్యాస్ సిలిండర్లపై రాయితీ ద్వారా పేద కుటుంబాలకు ఆర్థిక వెసులుబాటు కలుగుతుందన్నారు. అర్హత ఉన్నప్పటికీ పెన్షన్లు పొందలేని వారిని గుర్తించి జనవరిలో వారికి కూడా అందిస్తామన్నారు. త్వరలోనే పేదలకు రెండు సెంట్ల ఇళ్ల స్థలం కేటాయించి ఇళ్లు కూడా మంజూరు చేస్తామన్నారు. ఒంగోలు నగరంలో ప్రతి రోజూ మంచి నీటి సరఫరాకు తాము ప్రాధాన్యం ఇస్తున్నామని చెప్పారు. నగరాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తామని చెప్పారు. మేయర్ మాట్లాడుతూ ఉచిత గ్యాస్ సిలిండర్ల ద్వారా పేదల కుటుంబాలలో రాష్ట్ర ప్రభుత్వం దీపావళి వెలుగులు నింపిందన్నారు. సంక్షేమ పథకాల ద్వారా పేదల కుటుంబాలలో రాష్ట్ర ప్రభుత్వం సంతోషం నింపుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఉచిత సిలిండర్ పొందడానికి యాక్టివ్ కనెక్షన్ కలిగి ఉండడంతోపాటు ఆధార్ , బ్యాంకు ఖాతా వివరాలు సంబంధిత గ్యాస్ కనెక్షన్కు అనుసంధానమై ఉండాలన్నారు. అక్టోబరు 29, 30, 31 తేదీలలో జిల్లాలో 10,500 మంది ఉచిత గ్యాస్ సిలిండర్లు బుక్ చేసుకున్నట్లు చెప్పారు. తొలుత యధావిధిగా డబ్బులు చెల్లించి సిలిండరు తీసుకోవాల్సి ఉంటుందని, అనంతరం పట్టణ ప్రాంతాలలో 24 గంటల్లో, గ్రామీణ ప్రాంతాలలో 48 గంటలలో లబ్ధిదారుల ఖాతాలలో రాయితీ డబ్బులు జమ అవుతాయని తెలిపారు. ఈ పథకంలో లబ్ధిపొందడంలో ఏమైనా సందేహాలు, సమస్యలు ఉంటే 1967 టోల్ ఫ్రీ నెంబరుకు, అదే విధంగా జిల్లా కేంద్రంలో 8008901457 మొబైల్ నెంబరుకు కూడా ఫోన్ చేయవచ్చని ఆయన చెప్పారు. అనంతరం ఈ పథకం ద్వారా లబ్ధిపొందిన మహిళలకు బ్యాంకు చెక్కును అందించారు. లబ్ధిదారు పి శ్రీలక్ష్మి ఇంటికి మంత్రి, కలెక్టర్, జాయింట్ కలెక్టర్, మేయర్, ఎమ్మెల్యే జన సేన పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్, బి.జె.పి. ఒంగోలు నియోజకవర్గ కన్వీనర్ యోగయ్య యాదవ్, ప్రజాప్రతినిధులు వెళ్లి ఉచిత గ్యాస్ సిలిండర్ అందించారు. ఉచిత గ్యాస్ సిలిండర్లను తీసుకువెళ్లే ఆటోల ర్యాలీకి వీరు జెండా ఊపారు.

## నూతన డీఈవోకు శుభాకాంక్షలు తెలిపిన హిందీ టీచర్స్ యూనియన్ నాయకులు



(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, నవంబర్ 1)

ప్రకాశం జిల్లాకు ఇటీవల నూతన జిల్లా విద్యాశాఖాధికారిగా బాధ్యతలు చేపట్టిన ఏ కిరణ్ కుమార్ని ప్రకాశం జిల్లా హిందీ టీచర్స్ యూనియన్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి హిందీ టీచర్స్ యూనియన్ పక్షాన శుభాకాంక్షలు తెలిపి, జ్ఞానపీఠ అవార్డు గ్రహీతైన ప్రసిద్ధ హిందీ కవి రామ్ధారి సింహ్ దినకర్ చిత్రపటాన్ని బహూకరించారు. జిల్లా విద్యాశాఖాధికారి, హిందీ యూనియన్ నాయకులతో హిందీ సబ్జెక్టులో ఉత్తీర్ణత సాధించడానికి విద్యార్థులు ఏ అంశాలు చదివితే సులువుగా పాస్ అవుతారనే విషయాలపై చర్చించారు. తరగతి గదిలో పూర్తి హిందీ వాతావరణం ఉండాలని, విద్యార్థులల్లో హిందీ పట్ల అభిరుచిని పెంచాలని తెలిపారు. ఉపాధ్యాయులకు సంబంధించిన సర్వీస్ రెగ్యులరైజేషన్ ఉత్తర్వులను విడుదల చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారిని యూనియన్ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌరవాధ్యక్షులు పి.ఎం.ఖాన్, జిల్లా గౌరవాధ్యక్షులు డాక్టర్ మొర్రి.పిచ్చయ్య, జిల్లా అధ్యక్షులు సుభాని, ప్రధాన కార్యదర్శి కొప్పుల శ్రీనివాసులు, కనిగిరి డివిజన్ అధ్యక్షులు రమేష్ బాబు, ఆర్థిక కార్యదర్శి హుస్సేన్, సుబ్బారెడ్డి, తదితరులు ఉన్నారు.

## ఆంధ్ర ప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ నూకసాని బాలాజికి శుభాకాంక్షలు తెలిపిన డాక్టర్ మొర్రి పిచ్చయ్య



(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, నవంబర్ 1)

ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్గా నియమించబడిన డాక్టర్ నూకసాని బాలాజిని శు క్రవారం గిద్దలూరు పట్టణానికి చెందిన హిందీ ఉపాధ్యాయులు డాక్టర్ మొర్రి పిచ్చయ్య ఒంగోలు పట్టణంలోని టిడిపి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

## కలెక్టర్ ఉత్తుర్వులైతే పాటించాలా?

జిల్లా కలెక్టర్ కు ఏ మేర విలువిస్తున్నారో అర్థం చేసుకోవచ్చు. జిల్లాలని చీమకుర్తి, మర్రిపూడి మండలాల తహశీల్దార్లు జిల్లా కలెక్టర్ నుంచి బదిలీ, డిప్యూటేషన్ లు ఇచ్చినా వాటిని అమలు చేసేందుకు ఆయా తహశీ ల్దార్లకు చేతులు రాని పరిస్థితి నెలకొంది. మచ్చుకు ఉదాహరణకు ఈ రెండు మండలాలను చూపిస్తున్నప్పటికీ జిల్లాలోని చాలా మండల తహశీల్దార్లు ఇలానే వ్యవహరిస్తున్నారనే ప్రచారం సాగుతోంది. చీమకుర్తి తహశీల్దార్ ఓ విఆర్ఓను రిలీవ్ చేసేందుకు దాదాపు 10 రోజులకు పైగా తిప్పుకున్నారు. అనంతరం ఎలాగో సదరు విఆర్ఓను రిలీవ్ చేశారు. అదే విధంగా మర్రిపూడి తహశీల్దార్ కూడా అదే విధంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు కూడా ఉన్నాయి. మరి జిల్లా కలెక్టర్ నుంచి బదిలీ, డిప్యూటేషన్ ఉత్తర్వులు అందుకున్నా వాటిని అమలు చేయకుండా ఉండేందుకు తహశీల్దార్లు ఏమి కారణాలు చెబుతారో వారికే తెలియాలి. వాస్తవానికి ఇక్కడ ఏ తహశీల్దార్ను నిందించడం కాదు కాని జిల్లా కలెక్టర్ ఇచ్చిన ఉత్తర్వులను అమలు చేయకపోతే ఎలా అంటూ సదరు రెవెన్యూశాఖలో తీవ్ర చర్చ నడుస్తుంది. మరి జిల్లాలో ఇలాంటి సంఘటనలు మరెన్ని ఉన్నాయో అన్న ప్రశ్న కూడా తలెత్తుతుంది. మరి ఇప్పటికైనా తహశీల్దార్లు జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు అమలు చేస్తారో లేదో చూద్దాం మరి...!

## అభివృద్ధి, సంక్షేమ చిరునామాగా ఎన్డీఏ కూటమి





1వ తేదీన ప్రభుత్వ సెలవు వస్తే ముందు రోజునే పెన్షన్లు పంపిణీ జరిగేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టినట్లు మంత్రి తెలిపారు. జిల్లాలో మొత్తం 2 లక్షల 87 వేల 127 మందికి ఈ రోజు 122 కోట్ల 21లక్షల రూపాయలు పింఛన్ కింద ఇస్తున్నట్లు మంత్రి తెలిపారు. కొండపి నియోజక వర్గంలో 42,800 మందికి 18.09 కోట్ల రూపాయలు, కారుమంచి గ్రామంలో 634 మందికి 26.21 లక్షలు రూపాయలు ఎన్టీఆర్ భరోసా పథకం కింద పింఛన్లు అందచేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల మేరకు అర్హులైన లబ్ధిదారులకు ఈ రోజు నుంచి ఉచిత గ్యాస్ ఇవ్వనున్నట్లు మంత్రి తెలిపారు. సంవత్సరానికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇవ్వనున్నట్లు మంత్రి వివరించారు. గత నెల 29వ తేదీ నుండే లబ్ధిదారులు బుక్ చేసుకోవడం జరుగుచున్నదని, గ్యాస్ డెలివరీ అయిన 24 గంటల నుండి 48 గంటల లోపు సంబంధిత లబ్ధిదారుల ఖాతాలో నగదు జమ కావడం జరుగుతుందని మంత్రి తెలిపారు. ఈ గ్రామంలో మొత్తం 1,357 గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయని, టంగుటూరు మండలంలో 20,457 కనెక్షన్లు, నియోజక వర్గంలో 81 వేల కనెక్షన్లు ఉన్నట్లు మంత్రి తెలిపారు. రాష్ట్రంలో 1.48 కోట్ల మంది గ్యాస్ కనెక్షన్లు కలిగివున్నారని మంత్రి అన్నారు. ఈ పథకం కింద ఎల్పిజి కనెక్షన్, ఆధార్ నంబరు, బియ్యపు కార్డు, ఆధార్ నెంబర్తో అనుసంధానమైన బ్యాంకు ఖాతా నంబరు కలిగి ఉన్నవారు ఉచితంగా 3 గ్యాస్ సిలిండర్లు పొందుటకు అర్హులని మంత్రి తెలిపారు. అర్హత వున్న ప్రతి లబ్ధిదారులు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి తెలిపారు. గుంతలు లేని రోడ్లు అనే కార్యక్రమాన్ని రేపటి నుండి రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించడం జరుగుతుందని, దీనికి గాను 800 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయడం జరిగిందని మంత్రి తెలిపారు. సొంత వాహనం కలిగిన ప్రతి ఒక్కరికి తమ సొంత గృహ నిర్మాణ అవసరాలకు ఉచితంగా ఇసుకను ఇవ్వడం జరుగుచు న్నదని, సొంతవాహనం లేని వారికి ప్రభుత్వం నిర్దేశించిన రేట్లకు ఉచిత ఇసుకను సరఫరా చేయస్తున్నట్లు మంత్రి తెలిపారు. గతంలో కంటే నేడు ఇసుక ధర బాగా తగ్గిందన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన రెట్ల కంటే ఎక్కువ రేట్లకు ఉచిత ఇసుక సరఫరా చేస్తే వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వం ఎస్సి కార్పోరేషన్ ను నిర్వీర్యం చేయడం జరిగిందని, వచ్చే నెలలో 50 వేల సబ్సిడీ తో ఎస్.సి కార్పోరేషన్ ద్వారా అర్హత కలిగిన 11 వేల మందికి రుణాలు మంజూరు చేయడం జరుగుతుందని మంత్రి తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని అన్నీ గ్రామాలకు కృష్ణా జలాలు సరఫరా అయ్యేలా 450 కోట్ల రూపాయలతో ప్రతిపాదనలు పంపడం జరిగిందని మంత్రి వివరించారు. గ్రామంలో వున్న అంగన్వాడీ కేంద్రాలకు రానున్న రోజుల్లో సొంత భవనాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అలాగే గ్రామంలోని క్రికెట్ గ్రౌండ్ ను అభివృద్ధికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంత్రి తెలిపారు. తొలుత మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి గ్రామంలో గల డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ డిడి లక్ష్మా నాయక్, సింగరాయకొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ హజరత్తయ్య తహసిల్దార్, ఆంజనేయులు, ఎంపిడిఓ దేవసేన కుమారి, సర్పంచ్ మన్నం శ్రీనివాసులు, మండల స్థాయి నాయకులు ప్రభాకర్, విజయకుమార్, సచివాలయ ఉద్యోగులు, మండల స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన మహిళను పరామర్శించిన నెల్లూరు మేయర్ స్రవంతి



(షణ్ముఖ వెలుగు, చేజర్ల, నవంబర్ 1)

గిరిజన మహిళను యనమదల గ్రామానికి చెందిన బొగ్గుల తిరుపతిరెడ్డి కులం పేరుతో దూషిస్తూ కేసును రిటన్ తీసుకోమని బెదిరిస్తూ ఉన్నాడని గిరిజన మహిళ మేయర్ స్రవంతికి తెలపగా వెంటనే స్పందించి ఆ మహిళను ఇంటి దగ్గరకు వచ్చి వివరాలను తెలుసుకొని కలెక్టర్తో మాట్లాడి అతని మీద కఠిన చర్యలు తీసుకోమని తెలపడం జరిగింది.

# త్వరలో రూ.వెయ్యికే ఇసుక...





ఇస్తుంటే...లబ్ధిదారుల ఆనందానికి హద్దులేవన్నారు. ఈ రాష్ట్రంలో ప్రతిపక్షం లేదని వైసీపీపై తనదైన శైలిలో నారాయణ సెటైర్లు వేశారు. అయినా కూడా ఉచిత ఇసుక పాలసీపై వైసీపీ అసత్య ఆరోపణలు చేస్తుందన్నారు. గ్రీన్ ట్రిబ్యూనల్ ఆదేశాల మేరకు అక్టోబర్ 15వతేదీ వరకు రివర్లో సాండ్ తీసేందుకు వీలు లేదన్నారు. అక్టోబర్ 15 తరువాత ఉచిత ఇసుక పాలసీని తీసుకువచ్చామన్నారు. నెల్లూరు సిటీ పరిధిలో మైన్స్, రెవెన్యూ, కార్పొరేషన్ అధికారులు సుమారు నాలుగు ఇసుక రీచ్లను ఏర్పాటు చేశారని తెలిపారు. దీనివల్ల ట్రాక్టర్ ఇసుక రూ. 4వేల నుంచి 5 వేలు ఉంటే, ఒక్క సారిగా రూ.2 వేల నుంచి 1500 లోపే పడిపోయిందన్నారు. దగ్గరగా ఉంటే రూ. 1500లు, దూరంగా ఉంటే రూ.2వేల లోపు ఖర్చువుతుందన్నారు. దీంతో ప్రజలు ఇసుకని ఎంతో ఫ్రీగా, స్వేచ్ఛగా తీసుకెళుతున్నారన్నారు. మొత్తం మీద ఇసుక రేటు రూ.1200లకు రావాలన్న ఆలోచనతోనే ప్రజలకి దగ్గర ఏరియాలో రీచ్లను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఇవన్నీ ప్రజలకి తెలుసునని, వైసీపీ వాళ్లు చేస్తోన్న రాద్ధాంతాన్ని పట్టించుకునే పరిస్థితిలో ప్రజలు లేరని ఎద్దేవా చేశారు. ఏం చేయాలో, ఎలా చేయాలో నాకు ఒకరు చెపాల్సిన అవసరం లేదని...నేను అధికారులతో, ప్రజాప్రతినిధులతో నిత్యం మాట్లాడుతూనే ఉంటానన్నారు. ప్రభుత్వం ఏదైతే డిసైడ్ చేస్తుంటే...దానిని అమలు చేయడమే మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు బాధ్యత అని చెప్పారు. రాబోయే 10, 15 రోజుల్లో ఇసుక వెయ్యి రూపాయలకే వస్తుందని...ప్రజలకి ఆయన శుభవార్త చెప్పారు. మేము ధరలు తగ్గిస్తే...ఇప్పుడు వైసీపీ వాళ్ల ధర్నాలు చేయడం ఏంటోనని...అది విడ్డూరంగా ఉందని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. వాళ్ల ఎందుకు ధర్నా చేశారో అర్థం కాక...ప్రజలే నవ్వుకుంటున్నారన్నారు. ఈ ప్రభుత్వానికి ప్రజల సంక్షేమం, రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడం రెండు కళ్లు లాంటివన్నారు. రాష్ట్రాభివృద్ధి జరిగితేనే యువతకు ఉద్యోగ అవకాశాలు వస్తాయన్నారు. అలాంటి విజన్తోనే సీఎం చంద్రబాబు ముందుకెళుతున్నారన్నారు. రాష్ట్రానికి ఎంతో పరిశ్రమలు తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నారన్నారు. యువనేత, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ బాబు కూడా విదేశాల్లో పర్యటిస్తూ...మన రాష్ట్రానికి కొత్త పరిశ్రమలు తీసుకువచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. రానున్న ఐదేళ్లలో నగరంలోని రోడ్లు, డ్రైనన్నీ పూర్తిగా కంప్లీట్ చేస్తామని చెప్పారు. 2019 నుంచి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, డ్రింకింగ్ వాటర్ ప్లాంట్ ప్రాజెక్టులు ఆగిపోయాయని గుర్తు చేశారు. అప్పుడు ఈ ప్రాజెక్టుల కోసం హడ్కో లోను రూ. 1100 కోట్లను మంజూరు చేయించానన్నారు. దాంట్లో హడ్కో లోను ఇచ్చిందని పనులు కూడా ప్రారంభించామన్నారు. హడ్కో నుంచి రూ. 165 కోట్లు రావాల్సి ఉంటే గత ప్రభుత్వం వదిలేసిందని ఆరోపించారు. మా మీద కోపం ఉండవచ్చని, ప్రజలేం పాపం చేశారని, ఆ రూ. 165 కోట్లు ఎందుకు వదిలేశారని ఆయన గత ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. ఇచ్చిన ప్రతీ హామీని ఒక్కొక్కటిగా కంప్లీట్ చేసి, నెల్లూరు నగరాన్ని స్మార్ట్ సిటీగా చేస్తానని నారాయణ హామీ ఇచ్చారు.

అనంతరం రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్, టీడీపీ జిల్లా అధ్యక్షులు షేక్ అబ్దుల్ అజీజ్, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నారాయణ విద్యాసంస్థల జియం విజయభాస్కర్రెడ్డితో పాటు మాజీ జెడ్పిటిసి విజేత రెడ్డి, నగర అధ్యక్షుడు మామిడాల మధు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, 3వ డివిజన్ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## చెర్లోపల్లి - చెట్లమీట్ల రహదారిలో నరకయాతన




నుంచి వై డి పాడు స్కూలుకు కాలినడకన విద్యార్థినీ విద్యార్థులు నడుచుకుంటూ. వీరికి ఇక్కట్లు పడుతున్నారు. ప్రజా ప్రతినిధులు అధికారులు తిరుగుతున్నప్పటికీ పట్టించుకోని వారే కరువయ్యారు. వర్షం పడితే రోడ్డు మొత్తం గుంతలుగా ఏర్పడి వర్షపు నీరు నిలబడి గుంతల వల్ల వాహనదారులకు ప్రయాణికులకు రైతులకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత పాలకులు హామీలు ఇచ్చినారు తప్ప రహదారిని నిర్మించిన దాకాలు లేవు. ప్రభుత్వాలు మారిన ప్రజాప్రతినిధులు అధికారుల తీరు మాత్రం మారడం లేదు. ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు పట్టించుకోని రహదారి మరమ్మత్తులు నూతన రహదారిని నిర్మించాలని నిర్మించాలని గ్రామ ప్రజలు గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# మీటర్ రీడర్ల పాత్ర ఎంతో ముఖ్యమైంది

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 1)

విద్యుత్ సంస్థలో ఔట్సోర్సింగ్ థర్డ్ పార్టీ ఉద్యోగులైన మీటర్ రీడర్ల పాత్ర ఎంతో ముఖ్యమైందని ఏఐటియుసి నాయకులు అన్నారు. స్థానిక సిపిఐ కార్యాలయంలో శుక్రవారం జరిగిన సమావేశంలో నాయకులు మాట్లాడారు. మీటర్ రీడింగ్ తీసే వ్యక్తి ప్రతినెల ప్రతి ఇంటికి వెళ్లి సకాలంలో అనగా తుపానులు వరదలు వచ్చినా మరి భయంకరమైన కరోనా మహమ్మారి వచ్చి మనుషుల ప్రాణాలు తీస్తుందని తెలిసి కూడా ఈ లాంటి విపత్కరి పరిస్థితులలో మీటర్ రీడర్లు వారి ప్రాణాలు సైతం లెక్క చేయకుండా విధిగా వెళ్లి కరెంటు బిల్లులు వినియోగదారునికి ఇస్తూ అటు ప్రభుత్వానికి ఇటు వినియోగదారునికి మధ్యవర్తిగా ఉంటూ సంస్థకు ఆదాయం తేవడంలో మీటర్ రీడర్ల పాత్ర ఎంతో కీలకమైనదన్నారు. అటువంటి మీటర్ రీడర్లకు స్మార్ట్ మీటర్ రూపంలో వారి ఉపాధి పోయి వారి కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడిందన్నారు సుమారు ప్రకాశం జిల్లాలో 300 వందల మందికి పైగా విద్యుత్ మీటర్ రీడర్లు గత 20 సంవత్సరాలుగా సంస్థని నమ్ముకొని మీటర్ రీడింగ్ తీస్తున్నారు. అయితే గత ప్రభుత్వాలు 2018 సంవత్సరంలో ఒక్కొక్క కరెంటు బిల్లుకు రూ.3.60(అర్బన్), రూ.3.73(రూరల్) పైసలుగా నిర్ణయించిందన్నారు. సదరు కాంట్రాక్టర్ మాత్రం ఒక్కొక్క బిల్లుకు రూ.3.00 మాత్రమే ఇస్తూ వచ్చారు ఇంక వైసిపి ప్రభుత్వం 2019 రాకతో ముఖ్యమంత్రి జగన్ నేను ఉన్నాను నేను విన్నాను అని చెప్పి అసెంబ్లీ సాక్షిగా మీటర్ రీడర్స్ గురించి మాట్లాడుతూ మీటర్ రీడర్స్‌కి న్యాయం చేస్తాం అని చెప్పారని తెలిపారు. కాని న్యాయం జరగకపోగా రివర్స్ టెండరింగ్ పేరుతో వారి



మనుషులకే 5 సంవత్సరాలు కాంట్రాక్టర్ ఇచ్చి రీడర్ల శ్రమను దోచుకున్నారు. కాంట్రాక్టర్లను ఇదేమి న్యాయం సార్ అని ప్రశ్నించిన వారిని విధుల నుండి తొలగించి భయాందోళనకు గురి చేశారు. మీటర్ రీడర్స్ సమస్యల గురించి ఏఐటీయూసీ ట్రేడ్ యూనియన్ సంఘాలతో కలిసి మీటర్ రీడర్లు అందరూ ధర్నాలు, ర్యాలీలు నిరాహార దీక్షలు చేయడం అలాగే ఆ ఏపీ జెన్కో ఏపీఎస్పీడీసీఎల్ విజిలెన్స్ అధికారికి అలాగే మూడు డిస్కంల సీఎండీ మీటర్ రీడర్ల సమస్యలు వివరించడం జరిగింది. సమస్యలు విన్న ఉన్నత అధికారులు ఏఐటీయూసీ యూనియన్ నాయకులను పిలిపించి వారితో మాట్లాడి మినిట్స్ రూపంలో హామీ ఇచ్చారు. మీటర్ రీడర్లకు 12 రోజులు పని దినాలు, మీటర్ రీడర్లకు ఎస్క్రో అకౌంటు ద్వారా నేరుగా జీతాలు, మీటర్ రీడర్లకు బిల్లు రేటు పెంచుతాం, మీటర్ రీడర్లకు స్మార్ట్ మీటర్ రూపంలో ఉపాధి కోల్పోయి నట్లయితే దానికి ప్రత్యమాయంగా సంస్థలో వాచ్‌మెన్‌లు గాను షిష్ట ఆపరేటర్లు, అటెండర్స్, గ్యాంగ్ మ్యాన్‌లు, డ్రైవర్స్ వారి అర్హతను బట్టి ఉపాధి చూపిస్తామని హామీ ఇచ్చారు కానీ ఏ ఒక్కటి అమలు కాలేదన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం వచ్చి 4 నెలలు కావచ్చినా కొత్త టెండర్లు పిలవకపోవడం పాత కాంట్రాక్టర్లను కొనసాగించడం స్మార్ట్ మీటర్లు త్వరగా అన్ని సర్వీస్‌లకు బిగించడం చూస్తుంటే మీటర్ రీడర్లను పొమ్మనకుండానే పొగ పెట్టుతున్నారన్న చందంగా తయారయిందన్నారు.

ఈ వ్యవస్థ నేడు స్మార్ట్ మీటర్ల రూపంలో మీటర్ రీడర్ల ఉపాధికి ముప్పు వచ్చిన తరుణంలో విద్యుత్ ఉన్నతాధికారులు మీటర్ రీడర్లకి ఇచ్చిన మినిట్స్ రూపంలో ఇచ్చిన హామీని అమలు చేసి వారి కుటుంబాలను రోడ్డున పడకుండా చూడాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని లేనియెడల మీటర్ రీడర్స్ అందరూ ఆందోళన బాట పట్టవలసిన పరిస్థితి వస్తుందని తెలిపారు.

ఈ సమావేశంలో కొత్తకోట వెంకటేశ్వర్లు, ఏఐటిఎస్ జిల్లా సెక్రెటరీ శ్రీరామ్ శ్రీనివాసరావు, జిల్లా నాయకులు రాష్ట్ర నాయకులు కే.అంజయ్య, ఏఐటియుసి నగర అధ్యక్షుడు మీటర్ రీడర్స్ జిల్లా కార్యదర్శి కె.సిద్దయ్య,జిల్లా కోశాధికారి ఎం. సాజిద్ ,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సతీష్ కుమార్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సయ్యద్ హుస్సేన్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మాలాద్రి, జిల్లా ఉపాధ్యక్షులు గొప్ప రాజు నారాయణ, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి పిచ్చయ్య, తదితరులు పాల్గొన్నారు.

# నరకాసుర వధ చూడలేదు..

## జగనాసురవధ చూపించారు

**నెల్లూరు మూడో డివిజన్లో జరిగిన దీపావళి సంబరాల్లో పాల్గొన్న రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ**

**కార్యకర్త లక్ష్మీ నివాసంలో ఘనంగా దీపావళి సంబరాలు**

**తన నివాసానికి విచ్చేసిన మంత్రికి ఘనంగా స్వాగతం పలికిన కార్యకర్త లక్ష్మి**

**గడిచిన జగన్ పాదనపై ఘాటైన విమర్శలు చేసిన మంత్రి నారాయణ**

**నెల్లూరు నగర నియోజకవర్గం ప్రజల రుణం తీర్చుకునేలా పరిపాల సాగిస్తానని హామీ**



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 1)

ఆనాడు నరకాసుర వధ చూడలేదని కానీ... నేడు జగనాసుర వధను ప్రజలు కళ్ళారా చూపించారని..., కూటమి ప్రభుత్వం వచ్చాక తొలిసారిగా దీపావళి వేడుకలను కార్యకర్తల నడుమ నిర్వహించుకోవడం ఎంతో సంతోషంగా ఉందని రాష్ట్ర పురపాలక పఠనాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తెలియజేశారు. నెల్లూరు నగర నియోజకవర్గ పరిధిలోని మూడో డివిజన్లో టిడిపి కార్యకర్త లక్ష్మీ నివాసంలో జరిగిన దీపావళి సంబరాల్లో టిడిపి శ్రేణులతో కలిసి రాష్ట్ర మంత్రి పొంగూరు నారాయణ పాల్గొన్నారు. తమ నివాసానికి విచ్చేసిన మంత్రికి కార్యకర్త లక్ష్మి ఎంతో ఘనంగా స్వాగతం పలికారు. కార్యకర్త లక్ష్మీ నివాసానికి విచ్చేసిన మంత్రి... ఆమె కుటుంబ సభ్యులతోపాటు టీడీపీ శ్రేణులను ఎంతో ఆప్యాయంగా పలకరించారు. కాసేపు వారందరితో మాట్లాడి అనంతరం దీపావళి సంబరాల్లో పాల్గొన్నారు. లక్ష్మీ కుటుంబ సభ్యులతోపాటు టిడిపి శ్రేణులతో కలిసి టపాకాయలు పేల్చి సంబరాలు చేసుకున్నారు. టిడిపి శ్రేణులతో కలిసి లక్ష్మీ కుటుంబ సమేతంగా మంత్రి నారాయణ టపాసులు కాల్చారు. మూడో డివిజన్లోని కార్యకర్తలతో కలిసి మంత్రి నారాయణ ఎంతో సరదాగా గడిపారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చాక తొలిసారిగా వచ్చిన దీపావళి వేడుకలను కార్యకర్తలు నడుమ నిర్వహించుకోవడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. అలనాడు నరకాసుర వధ చూడలేదు గాని... నేడు ప్రజలు ఇచ్చిన తీర్పుతో జగనాసురవధ చూశామని మంత్రి నారాయణ చమత్కారంగా తెలియజేశారు. గడిచిన 30 ఏళ్లుగా నెల్లూరు సిటీ నియోజకవర్గంలో లేని మెజార్టీని తాను పోటీ చేయగా టిడిపి కార్యకర్తలు అందించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. నెల్లూరు నగర నియోజకవర్గ ప్రజలకు తాను ఎప్పుడు రుణపడి ఉంటానని మంత్రి నారాయణ స్పష్టం చేశారు. రాష్ట్రంలోనే నెంబర్ వన్ గా 74 వేల మెజార్టీ ఇవ్వడం ఆనందదాయకమన్నారు. ప్రజల రుణం తీర్చుకునేలా నెల్లూరు సిటీ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. తమ విషయంలో జగన్ ప్రభుత్వం ఎంతో ఇబ్బందుల పాలు చేసిందని కానీ... సిటీ నియోజకవర్గ పార్టీలోని 3,000 మంది కార్యకర్తలు తన విజయానికి వెన్నంటు ఉండి తోడ్పడ్డారని మంత్రి నారాయణ ఆనందం వ్యక్తం చేశారు. జగన్ ప్రభుత్వంలో తన విషయం కోర్టులో ఉన్నప్పుడు కొన్ని విషయాలు మాట్లాడలేకపోయానని కానీ సరైన బుద్ధి ప్రజలు చెప్పారని నారాయణ తెలిపారు. ఏదేమైనా నెల్లూరు సిటీ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే నెంబర్ వన్‌గా తీర్చిదిద్దుతానని మంత్రి నారాయణ ఘంటాపథంగా తెలియజేశారు. అనంతరం టిడిపి కార్యకర్త లక్ష్మీ మాట్లాడుతూ మంత్రి నారాయణ స్వయంగా తనకు ఫోన్ చేసి దీపావళి వేడుకలను తన నివాసంలో జరుపుకుంటామని చెప్పడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. నారాయణ సార్ విజయం కోసం తామెంతో కష్టపడ్డామని, అందుకు తగ్గట్టుగా నారాయణ సార్ పరిపాలన ఉందని ఆమె ఆనంద వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నారాయణ విద్యాసంస్థల జిఎం వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి విజేతరెడ్డి, నగర అధ్యక్షుడు మామిడాల మధు, అధిక సంఖ్యలో టిడిపి శ్రేణులు పాల్గొన్నారు.



# సవాల్‌కు ఆంబూరు గ్రామస్తులు ప్రతి సవాల్



(షణ్ముఖ వెలుగు, వరదయ్యపాలెం, నవంబర్ 1)

వరదయ్య పాలెం పాలెం మండలంలోని అంబూరు పంచాయతీలోని మేత బీడు భూములను ఆక్రమించిన భూ బకాసురుల నుండి రక్షించండి అని గ్రామ ప్రజలు కోరుతున్నారు. అంతే గాక మేత బీడు భూములను ఆక్రమించిన వారికి నోటీసులు మంజూరు చేయకుండా కాల యాపన చేయడమే కాకుండా మరలా వారు నాట్లు వేసుకునే విదంగా వ్యవహరిస్తున్న తీరు విస్మయం కలిగిస్తుందన్నారు.

ధనవంతులకు మరింత ప్రోత్సాహకం లబ్ధి చేకూర్చే విధంగా చేయడమే మీ లక్ష్యం అన్న చందాన వ్యవహరించడం న్యాయమా ప్రభుత్వాలు మేత బీడు భూములను భూ స్వాములకు ఇవ్వమన్నదా లేక నిరుపేదలకు ఇవ్వమన్నారా సార్ అంటూ వరదయ్య పాలెం మండలం రెవెన్యూ అధికారులకు చెప్తున్నాము మీరు ఇకనైనా మేలుకొని మా గ్రామంలో శ్మశానం, చెరువు, ప్రభుత్వా భూములను ఆక్రమణ నుండి విడిపించి నిరుపేదలను గుర్తించి ఇవ్వండి లేదా పశువులను మేపు కోవడానికి వదిలిన భూమిని ఆక్రమించి తిరిగి భూ బకాసురులు ప్రజలను భయ బ్రాంతులకు గురి చేయడం లాంటి చర్యలను ఎందుకు ప్రోత్సహిస్తున్నారు. ప్రజలకు ప్రభుత్వాలు పని చేయండి అని చెప్తున్న కొంతమంది పెత్తం దార్ల చేతుల్లో కీలు బొమ్మలులాగ మారవద్దయ్య మీరు మాలాంటి నిరుపేదలకు ఇండ్లు నిర్మించుకోవడానికి ఇంటి స్థలాలు ఇవ్వండి లేదా పశువుల మేత భూములను పశువులు మేపుకోవడానికి వదిలేయండి పేద ప్రజల కడుపులు కొట్టి పెద్దలకు లబ్ధి చేకూర్చడం వంటి చర్యలు మానుకోవాలని లేదంటే తిరుపతి జిల్లా కలెక్టర్‌ను కలిసి మా గ్రామ సమస్యపై విన్నవించి న్యాయం చేయాలని కోరతామని గ్రమస్తులం మూకుమ్మడిగా కోరుకుంటున్నామన్నారు.

మరీ ముఖ్యంగా పక్క గ్రామానికి చెందిన వ్యక్తి రెండు సంవత్సరాల క్రితం భూమి కొనుగోలు చేసి అప్పుడే దశాబ్దాలుగా సాగు చేస్తున్నాను అనడం విడ్డూరంగా ఉంది అని అంబూరు గ్రామ సర్పంచ్ సాయిరెడ్డి, ప్రజలు దనపలమ్మ, సరసమ్మ, సుబ్బరత్నమ్మ, రానెమ్మ, నవమని, వరాలమ్మ, వీరరాఘవులు, చిన్న గిడ్డయ్య, ఇంకా కొంత మంది గ్రామ ప్రజలు తెలిపారు.

# తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి ప్రతిష్టను కాపాడాలి



**139 బీసీ కులాల జేఏసీ రాష్ట్ర చైర్మన్, కరేడు మాజీ ఎంపీటీసీ సభ్యుడు మిరియం శ్రీనివాసులు**

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, నవంబర్ 1)

తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు మెంబర్‌గా నియమితులైన జంగా కృష్ణమూర్తిని గుంటూరులో వారి గృహమునందు కలసి శుభాకాంక్షలు తెలిపారు 139 బీసీ కులాల జేఏసీ రాష్ట్ర చైర్మన్, కరేడు మాజీ ఎంపీటీసీ సభ్యుడు మిరియం శ్రీనివాసులు. ఈ సందర్భంగా జంగా కృష్ణమూర్తితో శ్రీనివాసులు మాట్లాడుతూ తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ప్రతిష్టను కాపాడాలని గతంలో లడ్డు ప్రసాదం తయారీలో అనుమానాలు లేకుండా పోవాలంటే బీసీవై పార్టీ అధినేత రామచంద్ర యాదవ్ సూచించిన విధముగా దేవస్థానం వారు స్వయంగా డెయిరీని ఏర్పాటు చేసి భక్తులకు అనుమానాలు లేకుండా చేయాలని శ్రీనివాసులు కృష్ణమూర్తితో అన్నారు టిటిడి బోర్డు సభ్యుల సమావేశంలో గతంలో రామచంద్ర యాదవ్ సూచించిన విధముగా 1000 ఆవులను ఇస్తానని, మరో లక్ష ఆవులను సమకూరుస్తానని ప్రకటనపై టీటీడీ బోర్డు సభ్యుల సమావేశంలో చర్చను తీసుకురావాలని శ్రీనివాసులు జంగా కృష్ణమూర్తికి విజ్ఞప్తి చేశారు.

# కాలి బూడిదైన ద్విచక్ర వాహనం

## విచారణ చేపట్టిన ఎస్ఐ





(షణ్ముఖ వెలుగు, కంభం, నవంబర్ 1)

కంభం పట్టణంలో సాయిబాబా గుడి దగ్గర నుండి కోనేటి వీధికి పోవు మార్గాన గురువారం రాత్రి 11-30 సమయంలో ద్విచక్ర వాహనం కాలి బూడిద అయిన విషయం తెలుసుకున్న కంభం ఎస్ఐ బి నరసింహారావు సంఘటన స్థలానికి చేరుకుని,విచారణ చేపట్టి అక్కడి ప్రజలను అడిగి వివరాలు సేకరించారు. కాలిపోయిన ద్విచక్రవాహనాన్ని పరిశీలించి, ఈ వాహనం ప్రమాదవసాత్తు జరిగిందా లేక కావాలనే చేసారా అనే దానిపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తామని తెలిపారు.

# పింఛన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న దాదా



(షణ్ముఖ వెలుగు, కంభం, నవంబర్ 1)

కంభం గ్రామ పంచాయతీ పరిధిలోని సచివాలయం 2 పరిధిలో జుమ్మా మసీదు చిన్న మసీద్ పరిసర ప్రాంతాల్లో ఇంటింటికి తిరిగి పింఛన్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంట్ ముస్లిం మైనార్టీ సెల్ కార్య నిర్వాహక కార్యదర్శి అతార్ షేక్ హుస్సేన్ (దాదా), టీడీపీ నాయకులు నాయబ్, సచివాలయ సిబ్బంది, ఏఎన్ఎం రాణి, తదితరులు పాల్గొన్నారు.

# గ్యాస్ సిలిండర్ వినియోగదారులకు సూచన

(షణ్ముఖ వెలుగు, పొదిలి, నవంబర్1)

రాష్ట్ర ప్రభుత్వం 3 ఉచిత సిలిండర్ల పథకాన్ని శుక్రవారం నుంచి ప్రారంభించడం జరిగింది. తెల్ల రేషన్ కార్డు కలిగిన వినియోగదారులను అందర్నీ అర్హత కలిగిన వారిలా గుర్తిస్తూ పౌరసరఫరాల శాఖ వారు లబ్ధిదారుల లిస్ట్ తయారు చేయడం జరిగింది. ఆ లిస్టులో ఉన్న వారందరికీ ప్రతి నాలుగు నెలలకు ఒక సిలిండర్ చొప్పున సంవత్సరానికి మొత్తంగా 3 ఫ్రీ సిలిండర్లు రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తుంది. మొదటి ఫ్రీ సిలిండర్ పొందుటకు మార్చి నెలాఖరు వరకు అవకాశం కల్పించినందున ఆ లోపు ఫ్రీ సిలిండర్ పొందవచ్చును. గ్యాస్ సిలిండర్ వినియోగదారులు అందరూ ముందుగా పూర్తి ధర చెల్లించి సిలిండర్ తీసుకోవాల్సి ఉంటుంది. అక్టోబర్ 29 నుండి ఆన్లైన్ బుకింగ్ చేసుకున్న వినియోగదారులకు ఈ స్కీమ్ వర్తిస్తుంది. సిలిండర్ తీసుకున్న తర్వాత కస్టమర్ మొబైల్ నెంబర్ కు ఆయిల్ కంపెనీ నుండి వచ్చే నాలుగు అంకెల డీఏసీ ఓటీపీ కోడ్‌ను గ్యాస్ డెలివరీ సమయంలో గ్యాస్ డెలివరీ బాయ్ కి చెప్పి విధిగా ఆన్లైన్లో డెలివరీ కన్ఫర్మేషన్ కొట్టించు కోవాల్సి ఉంటుంది. ఆన్లైన్ బుకింగ్ , ఆన్లైన్ డెలివరీ ఖచ్చితంగా పాటించాల్సి ఉంటుంది. డెలివరీ చల్లాన్ ప్రక్రియ ముగిసిన రెండు లేక మూడు రోజులకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా లబ్ధిదారుల యొక్క బ్యాంక్ ఖాతాలకు డీబీటీఎల్ పద్ధతిలో నేరుగా సిలిండర్ ధర జమ చేయబడుతుంది. ఇందుకుగాను మీ యొక్క గ్యాస్ కనెక్షన్ నంబర్ బ్యాంక్ అకౌంట్ కి అనుసంధానం చేయాల్సి ఉంటుంది. గ్యాస్ కనెక్షన్ , బ్యాంక్ అకౌంట్ రెండు ఖాతాలకు ఈకేవైసీ చేసి, అనుసంధానం చేసుకొని ఉంటేనే సబ్సిడీ సొమ్ము మీ బ్యాంక్ అకౌంట్ కి జమ అవుతుంది. చాలా మంది వినియగదారులు గ్యాస్ కనెక్షన్ ఖాతాకు ఈకేవైసీ జత చేసుకొని ఉన్నారు. ఇంకా కొంత మంది ఈకేవైసీ చేసుకొని ఉండలేదు. అటువంటివారు కూడా ఖచ్చితంగా ఈకేవైసీ చేసుకోవాలి. తెల్ల రేషన్ కార్డు వినియోగదారులు అందరూ పై విషయాన్ని గమనించి సత్వరమే ఈకేవైసీల ప్రక్రియ పూర్తి చేసుకోవాలని మనవి. గ్యాస్ కనెక్షన్ ఖాతాకు ఈకేవైసీ చేసుకొనుటకు మీ గ్యాస్ డెలివరీ బాయ్స్ నీ కానీ, గ్యాస్ ఆఫీస్ నందు కానీ సంప్రదించిన యెడల ఉచితంగా ఈకేవైసీఅప్డేట్ చేయబడును. అదేవిధంగా మీ బ్యాంక్ అకౌంట్ కలిగిన బ్యాంక్ వద్దకు వెళ్లి బ్యాంక్ ఖాతాకు ఈకేవైసీ చేసుకోవలెను. గతంలో ఇవి రెండూ చేసుకున్నవారు ఇప్పుడు చేయించుకోవాల్సిన అవసరం లేదు. గతంలో చేయించుకోని వారు మాత్రమే చేయించుకోవాల్సి ఉంటుంది. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు మేరకు వినియోగదారులు అందరూ తమ గ్యాస్ కనెక్షన్ యొక్క బేసిక్ సేఫ్టీ చెక్ అప్ ఖచ్చితంగా చేయించుకోవాల్సి ఉంది. ప్రతి వినియోగదారులు ఈకేవైసీ బేసిక్ సేఫ్టీ చెక్ రెండూ ఆన్లైన్లో అప్డేట్ చేసుకోవాల్సి ఉంటుంది. ఇందుకోసం వినియోగదారుల సౌలభ్యం కొరకు పొదిలిలోని స్థానిక కరుణ ఇండెన్ గ్యాస్ ఏజెన్సీ ఫీల్డ్ స్టాఫ్ బాలవర్ధన్, హర్షవర్ధన్, కృష్ణప్రసాద్‌లు వినియోగదారుల ఇంటి వద్దకే వచ్చి వివరాలను సేకరించి, ఎటువంటి అదనపు ధర చెల్లించాల్సిన అవసరం లేకుండా పూర్తిగా ఉచితంగా ఆన్లైన్లో అప్డేట్ చేస్తారని ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు తెలిపారు. ఒక్కసారి ఈ ప్రక్రియ పూర్తి చేసుకుంటే చాలు. మళ్ళీ మళ్ళీ చేసుకోవాల్సిన అవసరం లేదన్నారు. ఒకవేళ తెల్ల రేషన్ కార్డు కలిగి ఉండి ఫ్రీ సిలిండర్ అమౌంట్ బ్యాంకులో జమ కానీ వారు ఎవరైనా ఉంటే మీ యొక్క గ్రామ, వార్డు సచివాలయంను సంప్రదించి పథకంలో మీ పేరును అప్డేట్ చేసుకోవచ్చును. మొదటి సిలిండర్ పొందుటకు 2025 మార్చ్ నెలాఖరు వరకు అవకాశం ఉన్నందున వినియోగదారులు ఎటువంటి తొందరపాటు పడకుండా దానికి అనుగుణంగా ప్లాన్ చేసుకోగలరు. అదేవిధంగా డెలివరీ విషయంలో ఇబ్బందులు ఎదురవకుండా ఉండడానికి సిలిండర్ ఖాళీ కాకుండా బుకింగ్ చేయవద్దని మనవి. సిలిండర్ ఖాళీ అయిన తర్వాతే బుకింగ్ చేసుకోగలరని తెలిపారు.

# మహిళలకు వరం... దీపం 2.0




ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న సీఎం చంద్రబాబునాయుడు
నెల్లూరు 9వ డివిజన్‌లో దీపం 2.0 పథకాన్ని ప్రారంభించిన మంత్రి నారాయణ
నెల్లూరు జిల్లాలో 4,06,552 మందికి లబ్ధి
అర్బన్‌లో 61,143 మందికి ప్రయోజనం
త్వరలో ఉచిత బస్ ప్రయాణికి శ్రీకారం
ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటిగా నెరవేరుస్తాం
రానున్న ఐదేళ్లలో నెల్లూరును స్మార్ట్‌సిటీగా చేస్తా
మొదటి ప్రాధాన్యత అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, తాగునీటిపథకానికి...
అర్హులైన వారికి ఉచిత సిలిండర్లు అందజేత
మంత్రి నారాయణకు ధన్యవాదాలు తెలిపిన లబ్ధిదారులు
సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా పని చేస్తున్న సీఎం చంద్రబాబు



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 1)

రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వ్యూహాత్మకంగా సుపరిపాలన సాగిస్తున్నారని..., అయితే గత ప్రభుత్వంలో జగన్‌మోహన్‌రెడ్డి అందినకాడికి అన్నీ తాకట్టు పెట్టి సుమారు 10 లక్షల కోట్ల రూపాయల మేర అప్పులు చేయడంతో ఖజానా ఖాళీ అయిపోయిందని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తనదైన శైలీలో ప్రసంగించారు. నెల్లూరు 9వ డివిజన్‌లో ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ పథకాన్ని మంత్రి అట్టహాసంగా ప్రారంభించారు. కార్యక్రమానికి విచ్చేసిన మంత్రికి అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. దీపం 2.0 పథకానికి అర్హులైన వారందరికీ ఉచితంగా సిలిండర్లను పంపిణీ చేశారు. గ్యాస్ బండిని జెండా ఊపి ప్రారంభించారు. లబ్ధిపొందిన వారితో పాటు ప్రజాప్రతినిధులు, అధికారులు మంత్రి నారాయణకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖమంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ మాట్లాడుతూ అర్హులైన వారందరికీ లబ్ధి చేకూరేలా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దీపం 2.0 పథకాన్ని ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. గత ఐదు సంవత్సరాల్లో రాష్ట్రంలో పరిపాలన ఎలా జరిగిందో ప్రజలందరికీ తెలుసన్నారు. ప్రతినిత్యం రాష్ట్ర ప్రజలు బిక్కుబిక్కుమంటూ జీవనం సాగించారని తెలిపారు. ఉదయం లేస్తే... రాత్రి పడుకునేవరకు ఏ సమయంలో ఏం జరుగుతుందోనని అర్థం కాని పరిస్థితి ఉండేదన్నారు. అరెస్ట్, జైల్లో పెట్టడమే పనిగా గత ప్రభుత్వ పాలన సాగిందని మంత్రి నారాయణ మండిపడ్డారు. కానీ నేడు కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రజలంతా ప్రశాంతంగా ఉన్నారని తెలిపారు. చంద్రబాబునాయుడు అందిస్తున్న సంక్షేమ పథకాలతో ప్రజలంతా సంతోషంగా ఉంటున్నారని చెప్పారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నింటిని ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నారని మంత్రి తెలిపారు. ఆ క్రమంలోనే ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్ల పెంపు జరిగిందన్నారు. అయితే గత ప్రభుత్వపాలనలో జగన్ ఖజానాను ఖాళీ చేయడంతో అప్పులే మిగిలాయని తెలిపారు. కానీ కూటమి ప్రభుత్వం వచ్చాక రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు చంద్రబాబునాయుడు వ్యూహాత్మకంగా ముందుకెళుతున్నారని చెప్పారు. ప్రజలకు మాటిచ్చాం కాబట్టి... ఇచ్చిన మాటను తప్పకుండా సూపర్‌సిక్స్ పథకాలను అమలు చేస్తున్నామన్నారు. ఈ క్రమంలోనే సంక్షేమంతో పాటు రాష్ట్ర డెవలప్‌మెంట్ కోసం కృషి చేస్తున్నామని తెలిపారు. డెవలప్‌మెంట్ లేకపోతే యువతకు భవిష్యత్ లేదన్నారు. ఇండస్ట్రీస్ వస్తే యువతను ఉద్యోగ అవకాశాలు ఉంటాయని తెలిపారు. సంక్షేమ పథకాల్లో భాగంగా పెన్షన్ల పెంపు చేశారని, అదేవిధంగా మహిళలకు ఉచితంగా గ్యాస్ సిలిండర్లను ఇస్తున్నామని తెలిపారు. ఇందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు ప్రత్యేక ధన్యవాదాలను నెల్లూరు ప్రజల తరపున తెలియజేస్తున్నామన్నారు. దీపం 2.0 ద్వారా నెల్లూరు జిల్లాలో 4,06,552 మందికి లబ్ధి చేకూరుతుందన్నారు. నెల్లూరు అర్బన్‌లో 61,143 మందికి ఈ పథకం ద్వారా ప్రయోజనం కలుగుతుందని మంత్రి తెలియజేశారు. ఈ పథకం కింద ప్రతి నాలుగు నెలలకొకసారి ఒక సిలిండర్ ఉచితంగా లభిస్తుందన్నారు. గ్యాస్ బుక్ చేసుకున్న తర్వాత మీరు డబ్బు కట్టి సిలిండర్ తీసుకున్న 24 నుంచి 48 గంటలలోపు తిరిగి నగదు పొందవచ్చని తెలిపారు. ఏడాదిలో మూడు దఫాలుగా ఉచిత గ్యాస్ సిలిండర్లను ఇవ్వడం జరుగుతుందన్నారు. త్వరలో ఉచిత బస్ ప్రయాణం కూడా కల్పిస్తామని, అదేవిధంగా చదువుకునే ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికి రూ.15 వేలు అందిస్తామని, రైతులు, మహిళలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామని స్పష్టం చేశారు. అయితే గత ప్రభుత్వంలో జగన్‌మోహన్‌రెడ్డి 10 లక్షల కోట్ల రూపాయలు అప్పు చేసిందని తీవ్రస్థాయిలో మంత్రి నారాయణ మండిపడ్డారు. రాష్ట్రంలో అందివచ్చిన అన్నింటిని తాకట్టు పెట్టిన దౌర్భాగ్యపు పాలన జగన్ చేశారని దుయ్యబట్టారు. ఈ క్రమంలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం రాష్ట్రాభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తుందని తెలిపారు. రాష్ట్ర భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకుని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వ్యూహాత్మకంగా పాలన సాగిస్తున్నారని చెప్పారు. అదేవిధంగా నెల్లూరు నగర నియోజకవర్గ పరిధిలో అనూహ్యంగా 74 వేల మెజార్టీ ఇచ్చిన ప్రజల రుణం తీర్చుకునేలా పరిపాలన సాగిస్తానని మంత్రి తెలిపారు. నెల్లూరులో ఆగిపోయిన పథకాలన్నింటిని పునఃప్రారంభిస్తామని చెప్పారు. ప్రధానంగా అండర్‌గ్రౌండ్‌డ్రైనేజి, తాగునీటి పథకాలను యుద్ధప్రాతిపదికన పూర్తిచేస్తామన్నారు. అదేవిధంగా పార్కుల డెవలప్‌మెంట్, నగరంలో పలుచోట్ల డ్రైన్లు, రోడ్ల నిర్మాణాన్ని చేపడుతుమని తెలిపారు. ఇందుకోసం విరివిగా నిధులను మంజూరు చేయిస్తున్నట్లు తెలియజేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఆనంద్, మున్సిపల్ కమిషనర్ సూర్యతేజ, ఆర్డీవో అనుష, డీఎస్‌వో వెంకటరమణ, సివిల్‌సప్లై డైరెక్టర్ పట్టాభిరామిరెడ్డి, నుడా మాజీ ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, మున్సిపల్ మాజీ ఛైర్‌పర్సన్ అనురాధ, తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నారాయణ విద్యాసంస్థల జీఎం వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ ముప్పాళ్ల విజేతరెడ్డి, నగర టీడీపీ అధ్యక్షుడు మామిడాల మధు, టీడీపీ ముఖ్యనేతలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వానికి గృహిణిలు రుణపడి ఉండాలి

### మండల కన్వీనర్ పయ్యావుల ప్రసాద్

(షణ్ముఖ వెలుగు, పుల్లలచెరువు, నవంబర్ 1)

మండలంలో సూపర్-6 హామీల అమలులో భాగంగా ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ పథకం అమలుకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని టీడీపీ నాయకులన్నారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ పయ్యావుల ప్రసాద్ మాట్లాడుతూ దీపం-2 పథకంగా వ్యవహరిస్తున్న ఈ ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకానికి తొలివిడతగా ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీకి అయ్యే మొత్తం రూ.894 కోట్ల చెక్కును ముఖ్యమంత్రి చంద్రబాబు పెట్రోలియం సంస్థలకు అందజేశారని మండల కన్వీనర్ పయ్యావుల ప్రసాద్ అన్నారు.రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 1.55 కోట్ల లబ్ధిదారులకు ఈ పథకం వర్తిస్తుందన్నారు ఆయన అన్నారు. లబ్ధిదారుల ఎంపిక విషయంలో సోషల్ మీడియాలో జరిగే అసత్య ప్రచారాలను ఎవరూ నమ్మొద్దని కోరారు. ఒకవేళ ఉచిత సిలిండర్ల పథకానికి సంబంధించి ఏదైనా సందేహాలుంటే టోల్‌ఫ్రీ నంబర్ 1967 అందుబాటులో ఉందన్నారు. అలాగే ఈ దీపం పథకానికి అవసరమైన నిధుల్ని ప్రభుత్వం విడుదల చేశారనారు.పుల్లల చెరువు మండల పరిషత్ కార్యాలయంలో మహిళా లబ్ధిదారులకు అధికారులు, టీడీపీ పార్టీ నాయకులు చేతుల మీదుగా గ్యాస్ సిలిండర్లను అందించారు. ఆనంతరం పలువురు టీడీపీ నాయకులు మాట్లాడుతూ ఈ పథకం కింద నాలుగు నెలలకో సిలిండర్ చొప్పున ఏడాదికి 3 సిలిండర్లను ఉచితంగా ఇస్తోంది ప్రభుత్వం. ఈ పథకానికి రాయితీ రూపంలో ఏడాదికి రూ.2,684 కోట్లు ఖర్చవుతుందని ప్రభుత్వం అంచనా వేసిందనీ సుబ్బారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో తహాసిల్దార్ మహమ్మద్ నయుమ్, ఎంపీడీవో వసంతరావు నాయక్, ఎస్ఐ సంపత్ కుమార్, డిప్యూటీ తహసిల్దార్ కిరణ్, ఈఓఆర్‌డి శ్రీనివాసరావు, ఏపీఎం వెంకటయ్య, టిడిపి మండల కన్వీనర్ పయ్యావుల ప్రసాద్, రెంటపల్లి సుబ్బారెడ్డి, కాకర్ల కోటయ్య, గజ్వేల్లి భాస్కర్, సర్పంచ్ ఓబులేసు, మేడికొండ లక్ష్మణ్, మేడికొండ అనిల్, ఎంపీటీసీ రాధ, గ్యాస్ ఏజెన్సీ శ్రీనివాసరావు, స్వచ్ఛభారత్ మండల రిసోర్స్ కోఆర్డినేటర్ శామ్యూల్, సచివాలయం సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.




## రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు మైనంపాడు విద్యార్థుల ఎంపిక



(షణ్ముఖ వెలుగు, సంతనూతలపాడు, నవంబర్ 1)

మండలంలోని మైనంపాడు ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు ఎంపికైనట్లు ప్రధాన ఉపాధ్యాయులు డి వి ఎల్ నరసింహారావు తెలిపారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఇటీవల జరిగిన ఎంపికలలో అండర్-17 బాలికల విభాగంలో సాయి శ్రీవాణి, సుహర్షిత, శృతి, కావ్య, అనిత అండర్ 17 బాలుర విభాగంలో కైలాష్ కుమార్, చరణ్ కుమార్, యశ్వంత్ కుమార్, కార్తీక్, అఖిల్ ఎంపికైనట్లు పీఈటీ తిరుమల శెట్టి రవికుమార్ తెలిపారు. ఎంపికైన క్రీడాకారులు ఈనెల 3 4 5 తేదీలలో నెల్లూరులో జరిగే రాష్ట్ర స్థాయి హాకీ పోటీల్లో పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ చైర్మన్ ఆకుల బ్రహ్మయ్య, టీచర్ ఓబుల్ పాల్గొన్నారు అని పీఈటీ తిరుమలశెట్టి రవికుమార్ తెలిపారు

## ఉచిత సిలిండర్లు ప్రారంభించడం శుభసూచకం

### మండల తహసీల్దార్ శైలేంద్ర కుమార్

(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, నవంబర్ 1)



పెద్దారవీడు పంచాయితీ కార్యాలయం ఆవరణలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు సూపర్ సిక్స్ పథకాలలో సంవత్సరానికి 3 ఉచిత సిలిండర్ ఇస్తానని మాట ఇచ్చి దీపావళి పండుగ రోజు ప్రవేశపెట్టిన దీపం 2 పథకం కింద ఉచిత గ్యాస్ సిలిండర్‌ని అర్హులైన పేదలందరికీ పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం లాంఛనంగా మండల తహసిల్దార్ శైలేంద్ర కుమార్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి లబ్ధిదారునికి సంవత్సరానికి మూడు ఉచిత సిలిండర్లు ఇస్తానని నేడు ప్రారంభించడం శుభసూచకమని ఆయన తెలిపారు. పెద్దారవీడు పంచాయతీ పరిధిలో ఆధార్ , బ్యాంక్ అకౌంట్ లింకు గానివి 310 పేర్లు ఉన్నదని, వారు బ్యాంకుల వద్దకు వెళ్లి లింకు చేయించుకోవాలని ఆయన తెలిపారు, ప్రభుత్వం పెట్టే ప్రతి సంక్షేమ పథకం రాజకీయాలకతీతంగా పేదలందరికీ లబ్ధి చేకూరుస్తామని ఆయన తెలిపారు, ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి జాన్ సుందరం, మండల టిడిపి అధ్యక్షులు మెట్టు శ్రీనివాస్‌రెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షులు గొట్టం శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎంపీపీ చంద్రగుంట్ల నాగేశ్వరరావు, మాజీ జెడ్పిటిసి గుమ్మా గంగరాజు, సివిల్ సప్లై ఎన్ఫోర్స్మెంట్ డిడి, మండల రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ గోపి, పెద్దారవీడు ఎంపిటీసీ గొట్టం వేణుగోపాల్‌రెడ్డి, గుండంచర్ల సర్పంచ్ ఇండ్ల రామకృష్ణారెడ్డి, దేవరాజుగట్టు ఎంపిటిసి దండ వెంకటేశ్వరరెడ్డి, వీఆర్వో కృష్ణ, పంచాయతీ సెక్రెటరీ గోవింద రెడ్డి, నాయకులు గొట్టం వెంకట్‌రెడ్డి, గొట్టం రామకృష్ణారెడ్డి, వల్లూరు సుబ్బారెడ్డి, యోగయ్య, జానపాటి కోటేశ్వరరావు, వెన్న వెంకట్ సుబ్బారెడ్డి, గొట్టం వెంకటేశ్వర్‌రెడ్డి, గొట్టం శివశంకర్‌రెడ్డి, గొట్టం నారాయణరెడ్డి, యానా వెంకటేశ్వర్లు, చెన్నబోయిన శేఖర్, టిడిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు లబ్ధిదారులు మండల, గ్రామ స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఒక సంవత్సరానికి రూ.2,630 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నట్లు వారు తెలిపారు.

## వీరేపల్లిలో భూ సమస్యలపై గ్రామ సభ

### 69 దరఖాస్తులు స్వీకరణ
### తహసీల్దారు వి లావణ్య




(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, నవంబర్ 1)

మండల పరిధిలోని వీరేపల్లి గ్రామంలో మండల రెవెన్యూ అధికారి వి లావణ్య ఆధ్వర్యంలో శుక్రవారం రీ సర్వే గ్రామసభ నిర్వహించడం జరిగింది. ఈ సభలో తహసిల్దార్ మాట్లాడుతూ సర్వేలో ఆన్లైన్ భూమి విస్తీర్ణంలో తప్పులు ఉన్న, సర్వే నెంబర్లు ఆన్లైన్ లో నమోదు కాకపోయినా పాస్ బుక్‌లో పాత లబ్ధిదారులు పేర్లు ఉండి కొత్త వాళ్ల పేర్లు నమోదు కాకపోయినా భూమికి సంబంధించిన సమస్యలు ఏమైనా ఉంటే ఈ సభలో అర్జీలు పెట్టుకోవచ్చని ఆమె తెలియజేశారు. దీని ద్వారా సభలో 69 అర్జీలు స్వీకరించబడ్డాయి. ఈ కార్యక్రమంలో పంచాయతీ ప్రెసిడెంట్ కె.సుధారాణి, సెక్రటరీ కె. సుమలత, వీఆర్వో, యం. శ్రీనివాస్, టిడిపి నాయకులు సుధాకర్ వర్మ, సత్య ప్రభాకర్, నరేష్, నరసింహ, శ్రీనివాసరాజు, ఆదినారాయణ రాజు, సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అమరజీవికి కాకాణి ఘన నివాళి



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 1)

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా, అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు చిత్రపటానికి మాజీ మంత్రి, ఉమ్మడి నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ కాకాణి గోవర్ధన్ రెడ్డి ఘన నివాళులర్పించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ కోసం, తన ప్రాణాన్ని త్యాగం చేసిన శ్రీ పొట్టి శ్రీరాములుకి ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం నాడు, ఆయన సేవలను, త్యాగాన్ని గుర్తుచేసుకునేలా ముఖ్యమంత్రి చంద్రబాబు నివాళులర్పించకపోవడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు కాకాణి. ఆర్య వైశ్యులు, తెలుగు రాష్ట్రాలకు చెందిన ప్రజలు సుదీర్ఘకాలంగా పోరాటాలు చేస్తూ, నెల్లూరు జిల్లాను శ్రీ పొట్టి శ్రీరాములు పేరిట నామకరణం చేయాలన్న వారి ఆశయాన్ని నెరవేర్చి, నెల్లూరు జిల్లాకు శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాగా నామకరణం చేసిన వ్యక్తి, నాటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్‌రెడ్డి అని గుర్తు చేశారు. ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డి తన 5 సంవత్సరాల పరిపాలనలో ప్రతి సంవత్సరం నవంబర్ 1వ తేదీ, అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు సంస్మరణ సభలు నిర్వహించడంతో పాటు, ఘనంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు జరిగాయి.

## ఇంజినీరింగ్ విద్యార్థులకు అవగాహన కార్యక్రమం




(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, నవంబర్ 1)

మార్కాపురంలోని శామ్యూల్ జార్జి, ఇందిరా ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ కళాశాలలో విద్యార్థులకు పోలీసులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమంలో డీఎస్పీ నాగరాజు పాల్గొన్నారు. నాగరాజు మాట్లాడుతూ యాంటీ ర్యాగింగ్ పట్ల విద్యార్థులు దూరంగా ఉండాలని ఈ సందర్భంగా విద్యార్థులను డీఎస్పీ కోరారు. డ్రగ్స్ గంజాయి వంటి మత్తుపదార్థాలు వినియోగించిన తెలిస్తే కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో సిఐ సుబ్బారావు, ఎస్ఐ అంకమ్మరావు, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ల కోసమే జమిలి ఎన్నికలు

## సిపిఎం ఉలవపాడు మహాసభలో సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ విమర్శ

**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, నవంబర్ 1)**

మండల కేంద్రమైన ఉలవపాడు లోని ప్రభుత్వ హైస్కూల్ ప్రాంగణంలో శుక్రవారం ఉలవపాడు మండలం సిపిఎం ప్రాంతీయం మహాసభ జరిగింది. ఈ సభకు అధ్యక్ష వర్గంగా మాదాల రమణయ్య, ఎస్‌డి గౌస్ బాషా అధ్యక్షత వహించారు. మహాసభకు ప్రారంభ సూచికంగా ఆ పార్టీ జెండా ను మండలకమిటీ సీనియర్ నాయకులు చిమటా శ్రీనువాసులు ఆవిష్కరించారు. ఈ మహాసభ కు పరిశీలకులుగా సీపీఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, కార్యదర్శి వర్గ సభ్యులు గోగుల శ్రీనివాసులు పాల్గొన్నారు. మహాసభ ప్రారంభానికి ముందు ఇటీవల మరణించిన కామ్రేడ్ సీతారాం ఏచూరి, బుద్ధదేవ్ భట్టాచార్య, నూతలపాటి నరసింహం వంటి అమరవీరుల చిత్రపటాలకు పూలమాలవేసి జోహార్లు అర్పించారు. మండల కమిటీ సభ్యులు గంజి శ్రీనివాసులు ఈ మూడేళ్ల కాలంలో మరణించిన అమరవీరులకు సంతాపం ప్రవేశపెట్టారు. మహాసభను ప్రారంభిస్తూ సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ ఇటీవల జరిగిన ఎన్నికలలో బీజేపీ కి తగిన మెజారిటీ ఇవ్వలేదు. ఎన్డీఏ పక్షాల మద్దత్తు తో ఏర్పడినా ప్రభుత్వం, గత ఆర్థిక విధానాలనే ఈ ప్రభుత్వం దూకుడుగా అమలు చేస్తున్నదిని విమర్శ చేశారు.కార్పొరెట్ల ప్రసన్నం కోసమే జమిలి ఎన్నికలంటూ రాజ్యాంగ స్ఫూర్తి ని దెబ్బతీస్తున్నది. ప్రజల అసంతృప్తిని ప్రక్కదారి పట్టించేందుకు సనాతన ధర్మం పేరుతో హిందూత్వ ఎజెండాను ప్రజలపై రుద్దుతున్నది. ప్రజా ఉద్యమాలను, పౌర హక్కులను కాలరాసేందుకు కొత్త న్యాయ చట్టాలను తెచ్చిందన్నారు. రాజ్యాంగ సంస్థలను అడ్డంపెట్టుకుని ప్రాంతీయ పార్టీలనుబెదిరిస్తూ, రాష్ట్రాల హక్కులను హరిస్తుంది. ప్రత్యేక హెూదా విభజన హామీలను అమలు చేయకుండా ఆంధ్ర రాష్ట్రానికి బిజెపి ద్రోహం చేస్తున్నది. రాష్ట్రంలో వైసీపీని ఓడించి అధికార తెలుగుదేశం కూటమి ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయటం లేదు. ఉచిత ఇసుక హామీ అమలకు నేటికీ పూనుకోలేదు. ప్రజలపై విద్యుత్ బారాలను మోపుతున్నారు.సిపిఎస్ ను రద్దు చేస్తానన్న హామీని విస్మరించారు.



వ్యవసాయ పంపుసెట్లకు మీటర్లు పెట్టడాన్ని గతంలో వ్యతిరేకించి, ఇప్పుడు అమలు చేయడానికి ప్రయత్నిస్తున్నారు. రాష్ట్రానికి నిధుల కేంద్ర ప్రభుత్వం వివక్షత చూపుతున్నది. రాజధాని నిర్మాణానికి గ్రాంట్ ఇవ్వకుండా అప్పుతో సర్దుకోమంటున్నది. తమ మద్దతుతో కేంద్రం నడుస్తున్నా విభజన హామీలు అమలు చేయించుటలో టిడిపి మెతక వైఖరి అవలంబిస్తుంది. రాష్ట్రంలో పాగా వేసేందుకు బిజెపి కుట్రలు పన్నుతూ మత ఎజెండాను ముందుకు తెస్తున్నది. మతోన్మాదుల ఉచ్చులోపడకుండా ప్రజా సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి పెట్టాలి. నిధులను రాబట్టడం కోసం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలని ఆయన అన్నారు. జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కామ్రేడ్ గోగుల శ్రీనివాసులు మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ బిజెపి మతోన్మాద కార్పొరేట్ విధానాలపై సిపిఎం రాజీలేని ఉద్యమాలు నడిపిందని గుర్తు చేశారు. వ్యవసాయ చట్టాలను రద్దు చేయించడంలో జరిగిన ఉద్యమంలో సిపిఎం ముందు పీఠానఉందని అన్నారు. 42 రోజుల అంగన్వాడీ కార్మికుల పోరాటం అనేక విజయాలు సాధించింది అన్నారు. నెల్లూరు జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం పాదయాత్రలు చేసిందని అన్నారు. ఉలవపాడు లో గిరిజనులు, దళితులు ఎదుర్కొంటున్న స్థానిక సమస్యలపై మంచి కృషి చేసిందని పేర్కొన్నారు.

వలేటివారిపాలెంలో అంక భూపాలపురం దళితులకు 55 ఎకరాలు భూమి దక్కే విధంగా కృషి చేసిందన్నారు. ఆటంకంగా మారిన డంపింగ్ యార్డ్ అక్రమ నిర్మాణాన్ని పోరాటంతో అడ్డుకుందన్నారు. రాబోయే కాలంలో ఈ ప్రాంతంలో ప్రజలు పోరాడే సిపిఎం కి అండగా నిలవాలని కోరారు. అనంతరం ఈ మూడేళ్ల కాలంలో ఉలవపాడు ప్రాంతంలో కార్మికులు, దళితులు, గిరిజనులు, రైతులు, వ్యవసాయ కూలీల సమస్యలపై చేసిన పోరాటాలను, ఉద్యమాలను నివేదించారు. మహాసభ ఆమోదం తెలిపింది. గుడ్లూరు, కందుకూరు మండల కార్యదర్శులు జీ.వి, గౌస్ సౌహార్ధ సందేశం ఇచ్చారు. అనంతరం ఉలవపాడు ప్రాంతీయ నూతన కమిటీని ఏకగ్రీవంగాఎన్నుకున్నది. సిపిఎం ఉలవపాడు ప్రాంతీయ నూతన కమిటీ కార్యదర్శిగా జీవీబీ కుమార్ ఎన్నిక సిపిఎం ఉలవపాడు ప్రాంతీయ కమిటీ నూతన కార్యదర్శిగా జీవీబీ కుమార్‌ను మరో 10 మందిని ఎన్నుకున్నారు. కమిటీ సభ్యులుగా ఎస్. డి.గౌస్ బాషా, పొట్లూరి రవి, గంజి శ్రీనివాసులు, కత్తి సుజాత, కొమరగిరి వెంకటేశ్వర్లు, ఏలూరి నాగార్జున, ఎస్ డి జహీర్, మాదాల రమణయ్య, దువ్వూరి జాన్, ఎం.జక్రయ్యలను, ఆహ్వానితులుగా సిహెచ్ ఇందిరావతి, కే శేషమ్మలను ఎన్నుకున్నారు. ఉలవపాడు మండలంలో జ్యూస్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయాలని, పేపర్ పరిశ్రమను నెలకొల్పాలని, ఉలవపాడులో ప్రభుత్వ ఇంజనీరింగ్ కాలేజ్‌ని ఏర్పాటు చేయాలని, దళిత గిరిజన సంఘాలలో కనీస సౌకర్యాలు కల్పించాలని, అన్యాక్రాంతమైన అసైన్డ్ భూములను ఎస్సీ ఎస్టీలకు తిరిగి ఇవ్వాలని, రాళ్లపాడు ఎడమ కాలువ పనులు ప్రారంభించి వలేటివారిపాలెం పశ్చిమ ప్రాంత రైతులను ఆదుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వం కరెంట్ చార్జీలను పెంచే ఆలోచన విరమించుకోవాలని తీర్మానాలు చేశారు. రానున్న కాలంలో ఈ తీర్మానాల అమలు కోసం కృషి చేయాలని మహాసభలో నిర్ణయించారు. ఈ మహాసభలో పత్రి భాస్కరరావు, గుండ్లతోటి మాధవ మూర్తి, షేక్ సంధాని భాష, పోట్లూరి లక్ష్మయ్య, రోజా, పి మస్తానమ్మ, చిలకా శ్రీనివాసులుతో పాటు రెండు మండలాల పార్టీ సభ్యులు పాల్గొన్నారు.

## అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు చిత్ర పటానికి నివాళులర్పించిన ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి



**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 1)**

నెల్లూరు రాంజీ నగర్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు నగర నియోజకవర్గ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు చిత్ర పటానికి నగర ఇంచార్జ్, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్పొరేటర్ కామాక్షి దేవి ఆర్య వైశ్య నాయకులు చీదేళ్ళ కిషన్, పొత్తూరి సాయి జి.గిరీష్ ఆధ్వర్యంలో అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం పొట్టి శ్రీరాములు చేసిన త్యాగాలను వారు స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ శ్రీ పొట్టి శ్రీరాములు ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం 58 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి, ప్రాణ త్యాగం చేశారని తెలిపారు. ఆ మహనీయుడు కృషి ఫలితంగానే తెలుగు వారి కోసం ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం సిద్ధించిందని అన్నారు. అమరజీవి పొట్టి శ్రీరాములు గారు చేసిన త్యాగాలను ప్రతి ఒక్కరు గుర్తించుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో 8 వ డివిజన్ కార్పొరేటర్ కామాక్షిదేవి,కి టీవీషన్, సాయి, గిరీష్, పెర్నేటి కోటేశ్వరరెడ్డి, ఉమారెడ్డి, విద్యార్ధి విభాగం నాయకులు శేష సాయి, తౌఫిక్, కుమార్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మహనీయుని త్యాగాలను స్మరించుకోవాలి



**(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, నవంబర్ 1)**

భాషా ప్రయుక్త రాష్ట్రాలకు తన ప్రాణాన్ని తృణప్రాయంగా త్యజించిన అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగాలను నేటి యువత స్మరించుకోవాలని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. శుక్రవారం మాచర్ల పట్టణంలో ఆర్యవైశ్య సంఘ నేతలు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే జూలకంటి పాల్గొని అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జూలకంటి మాట్లాడుతూ తెలుగు ప్రజల భవిష్యత్తు కొరకు భాషా ప్రయోక్త రాష్ట్రాల ప్రయోజనాలను కాపాడేందుకు జాతిపిత మహాత్మా గాంధీ సిద్ధాంతాలను ఆదర్శంగా తీసుకుని అహింసా మార్గంలో సుదీర్ఘ ఆమరణ నిరాహారదీక్ష చేసి ఆంధ్రప్రదేశ్ ఏర్పాటుకు అమరజీవి శ్రీరాములు కారణభూతుడయ్యాడని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పోలూరి నరసింహారావు పట్టణ అధ్యక్షులు కొమ్మెర దుర్గారావు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సూరే ఎలమంద, కజ్జం సైదయ్య ఎనుముల కేశవరెడ్డి, మద్దిగప్పు చిన్న వెంకటరామిరెడ్డి కంభంపాటి అనిల్ , తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు

## కిట్స్‌లో ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు



**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం మున్సిపాల్టీ, నవంబర్ 1)**

స్థానిక కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం కిట్స్ ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ అన్న కృష్ణ చైతన్య ఒక ప్రకటనలో తెలియజేశా రు.ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ పివి అనిల్ కుమార్ పాల్గొని ముందుగ తెలుగు తల్లి,అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులు అర్పించారు. మాట్లాడుతూ ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో అన్యాయానికి గురవుతున్నామనే భావనతో ప్రత్యేక ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిమాండ్ కు బీజం పడిందని, ఈ క్రమంలో పొట్టి శ్రీరాములు ఆత్మార్పణం భాష ప్రయుక్త రాష్ట్రాల కోసం ఉద్యమంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడిందని తెలిపారు. 1953 నవంబర్ 1న తెలుగు మాట్లాడే 11 జిల్లాలతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడిందని తెలిపారు, ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా ప్రకాశం పంతులు పనిచేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ వి కృష్ణారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.రంగనాయకులు, కళాశాల ఏవో బి ప్రభాకర్, వివిధ విభాగపు అధిపతులు పి రామ్మోహన్, డాక్టర్ జెవి అనిల్ కుమార్,కే రాముడు, కే కిషోర్ బాబు, ప్రసన్న మురళి , జె రమణారెడ్డి,ఏ. అమృతవల్లి , పి మనోహర్, ఫిజికల్ డైరెక్టర్స్ ఎన్ రంగస్వామి, ఎన్ వి ఎస్ ఎన్ అంజనీ కుమార్, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్ పార్టీలకు అతీతంగా పింఛన్ల పంపిణి

**– టీడీపీ ఇంచార్జి ఎరిక్షన్ బాబు – పింఛన్ల పంపిణీ చేస్తున్న ఎరిక్షన్ బాబు**





**(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, నవంబర్ 1)**

మండలంలోని తంగిరాలపల్లి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణి కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఇంటింటికి తిరిగి అధికారులతో కలిసి పింఛన్ దారులకు పింఛన్‌లను పంపిణి చేశారు. నియోజకవర్గంలో ఉదయం 6 గంటలకే పట్టణంలో సచివాలయ సిబ్బందితో కలిసి పెన్షన్ల పంపిణీ చేస్తున్నామని, ప్రతి పింఛన్‌దారునికి చంద్రన్న ప్రభుత్వంలో ఒకటో తేదీన పింఛన్ అందించడం జరుగుతుందని ఎరిక్షన్ బాబు తెలిపారు. తంగిరాలపల్లి గ్రామంలో రూ.20 లక్షలతో సీసీ రోడ్లు, ఊరి నుండి పాలెంకు రూ.54 లక్షల రూపాయలతో సిమెంట్ రోడ్డు మంజూరు చేసామన్నారు. అలాగే దరిమడుగు నుండి తంగిరాలపల్లి గ్రామానికి రోడ్డు గుంతల మయమైందని వాటిని మరమ్మతులు చేస్తామని, నియోజకవర్గంలో రోడ్ల మరమ్మతులకు 1.46 కోట్లు మంజూరు అయ్యాయని ఎరిక్షన్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మెట్టు శ్రీనివాసరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు గుమ్మ గంగరాజు, మాజీ ఎంపీపీ చంద్రగుంట్ల నాగేశ్వరరావు, జడ్డ రవి, జిల్లా సాంస్కృత అధ్యక్షులు వెన్న బోడిరెడ్డి, ఐటిడిపి జిల్లా అధ్యక్షులు నక్కా శ్రీను మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ తోకల చిన్న పుల్లయ్య, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు అబ్రహం, గుండంచర్ల సర్పంచి ఇండ్ల రామకృష్ణారెడ్డి, బీసీల కమిటీ మీడియా కోఆర్డినేటర్ తోకల ఎల్లయ్య, తంగిరాల రామిరెడ్డి, మండల బీసీల అధ్యక్షులు కన్నెబోయిన సుబ్బయ్య, కోనంగి పాలంకయ్య, అధికారులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఆటో బోల్తా పడి వ్యక్తి మృతి

**(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, నవంబర్ 1)**

ఆటో బోల్తా పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన పెద్దారవీడు మండలంలోని దేవరాజు గట్టు ఎన్ఎస్ అగ్రికల్చర్ కళాశాల కళాశాల వద్ద శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బేస్తవారిపేట మండలం కొత్తపేట గ్రామానికి చెందిన దూదేకుల ఇబ్రహీం 40 తెల్లవారుజామున హనుమాన్ జంక్షన్ కుంట మిరప నారు కోసం వెళుతున్న నేపథ్యంలో అధిక సంఖ్యలో మంచు ఆటో అద్దాల మీద పడడంతో అర్థం కాక ఆటో అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఇబ్రహీం అనే వ్యక్తికి తీవ్రంగా తలకు గాయాలు కావడంతో ప్రమాదం జరిగిన ఆటోలోని వైద్యం కోసం నరసరావుపేట తీసుకెళ్తున్న నేపథ్యంలో మార్గం మధ్యలోనే మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. పోలీసుల కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## కార్మికుల సమస్యలపై యూనియన్ పోరాటం

### సూరారెడ్డిపాలెం ఐఓసీ వాహన డ్రైవర్ల యూనియన్

### యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు



**(షణ్ముఖ వెలుగు, టంగుటూరు, నవంబర్ 1)**

ఏఐటియుసి ఆవిర్భావ దినోత్సవం సూరారెడ్డిపాలెం ఐఓసీ వాహన డ్రైవర్ల యూనియన్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ యూనియన్ సీనియర్ నాయకులు ఎస్డీ సర్దార్ ఎగరవేశారు. కార్యక్రమం ఉద్దేశించి యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 1920 సంవత్సరం ఆగస్టు 31 తేదీన ముంబై నగరంలో స్వాతంత్ర సమరయోధుడు కులాల లజపతిరాయ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఏమిటి సి కార్మిక సంఘం ఏర్పాటు చేయడం జరిగిందని ఏఐటీయూసీ అనే కార్మిక సంఘం కార్మికుల కోసమే కాకుండా అలనాటి స్వాతంత్ర సమరంలో కూడా తనదైన పాత్ర పోషించిందని అలాగే భారతదేశ విస్తరణ విషయంలో అలనాటి బ్రిటిష్ గవర్నమెంట్ ని వ్యతిరేకిస్తూ అనేక పోరాటాలు దొరికిందని మొట్టమొదటిగా కార్మిక సంఘాన్ని ఏర్పాటు చేసింది తర్వాత అన్ని సంఘాలు ఏవి నుంచి విడిపోయి ఏర్పడే అని యూనియన్ కార్మికుల కర్షక ఐక్యతతో అనేక పోరాటాలు చేసిందని అన్నారు. ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు ఎస్ డి సర్దార్ మాట్లాడుతూ ఐక్య పోరాటాలతోనే ఏదైనా సాధించరని కార్మికుల సమస్యల పట్ల యూనియన్ పోరాడుతుందని అన్నారు. యూనియన్ జిల్లా నాయకులు శ్రీరామ్ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఏదైనా సాయం అలాగే కార్మిక సమస్యల పట్ల ప్రభుత్వ దృష్టికి తీసుకుని సమస్య పరిష్కారం కోసం ఆందోళన పోరాటాలకి ఏమిటిసి సిద్ధంగా ఉందని సమస్యలు పట్ల కార్మిక వర్గం ఆందోళన చెందొద్దని వారికి అండగా ఏటి వేసి ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో ట్యాంకర్స్ డ్రైవర్ యూనియన్ నాయకులు శ్రీనివాసులు, కార్మికులు పాల్గొన్నారు.

## దొంగతనం కేసులో నిందితుడికి సామాజిక సేవ శిక్ష

### నూతన నేర న్యాయ చట్టాలు అమలులోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో కనిగిరి కోర్ట్ తొలి తీర్పు

### నిందితుడిని శిక్ష పడటంలో కీలకంగా వ్యవహరించిన పోలీస్ అధికారులను, సిబ్బందిని అభినందించిన ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదరర్

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 1)**

భారత దేశంలో నూతన చట్టాలు అమల్లోకి వచ్చిన తర్వాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తొలిసారిగా ప్రకాశం జిల్లాలోని కనిగిరి గౌరవ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్ట్ జడ్జి కె భరత్ చంద్ర శుక్రవారం దొంగతనం కేసులో నిందితుడికి సామాజిక సేవ (కమ్యూనిటీ సర్వీస్) శిక్షను విధిస్తూ తీర్పునిచ్చారు. నూతన నేర న్యాయ చట్టాలు అమలులోకి వచ్చిన తర్వాత ఇది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే తొలి తీర్పుగా వెలువడింది. ఈ తీర్పు మేరకు నిందితుడైనటువంటి కనిగిరికి చెందిన పోల అంకయ్య (28 సం) నవంబర్ 2వ తేదీ నుండి డిసెంబర్ 31, 2024 వరకు ప్రతిరోజు ఉదయం 6 గంటల నుండి 9 గంటల వరకు కనిగిరి ప్రధాన కూడళ్లను, వీధులను శుభ్రపరిచే పనుల్లో పాల్గొనవలసి ఉంటుంది. ఈ పనిని కనిగిరి మున్సిపల్ కమిషనర్ పర్యవేక్షణలో చేయాలని న్యాయమూర్తి ఆదేశాలు జారీ చేసినారు. అలాగే నిందితుడికి, కనిగిరి మున్సిపల్ కమిషనర్‌కు పోలీసులకు ప్రత్యేక ఆదేశాలను జారీ చేయడం జరిగింది. 13.10.2024న కనిగిరి దొరువు బజార్ లోని అయ్యప్ప స్వామి ఆలయం ప్రాంగణంలోనికి భక్తులు పూజలో ఉండగా సాయంత్రం 4.30 గంటల సమయంలో నిందితుడు ప్రవేశించి 3 ఇత్తడి కలిశాలను దొంగతనం చేసి ఉడాయించిన కాసేపటికే పోలీసు బృందం నిందితుడుని చోరీ చేసిన సోత్తుతోపాటు పట్టుకున్నారు. కనిగిరి ఎస్ఐ టి శ్రీరామ్ నిందితుడి పై బిఎన్ఎస్ (భారతీయ న్యాయ సన్నిహిత) సెక్షన్ 303 (2), 324(3) కేసు నమోదు చేసి అనంతరం కోర్టుకు శుక్రవారం హాజరుపరిచగా న్యాయమూర్తి పై తీర్పును వెలువరించారు. పై కేసులో సమర్థవంతంగా కేసు నమోదు చేసి, చార్జీషిట్ ఫైల్ చేసి ముద్దాయికి కమ్యూనిటీ సర్వీస్ శిక్ష పడటంలో కోర్టులో క్రియాశీలకంగా పనిచేసిన కనిగిరి ఎస్ఐ శ్రీరామ్, వారి సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్లు

### వేములకోటలో పింఛన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీడీవో శ్రీనివాసులు



**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, నవంబర్ 1)**

మార్కాపురం మండలంలోని వేములకోట గ్రామ పంచాయతీలో పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం ఎంపీడీవో శ్రీనివాసులు పరిశీలించారు. సందర్భంగా ఆయన సచివాలయ సిబ్బందితో కలిసి గ్రామంలోని పెన్షన్ లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పెన్షన్ సొమ్మును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెన్షన్ ఈ కార్యక్రమాన్ని వేగవంతంగా పూర్తి చేసేలా ఉదయాన్నే ఐదున్నరకు సచివాలయ సిబ్బంది పెన్షన్ పంపిణీ కార్యక్రమం చేపట్టాలని చెప్పారు.

# డిసెంబర్‌లో సిపిఎం జిల్లా మహాసభలు



## జిల్లా అభివృద్ధికి నిధులు విడుదల చేయాలి
## రైతాంగ ఉద్యమాలు, కార్మిక పోరాటాలు,
## వ్యవసాయ కార్మికుల స్థితిగతులపై మహాసభల్లో చర్చ
## జిల్లా సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టాలి
## సిపిఎం జిల్లా కమిటీ డిమాండ్
## జిల్లా మహాసభల వాల్ పోస్టర్ ఆవిష్కరణ

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 1)

సిపిఎం జిల్లా మహాసభలు డిసెంబర్ 13, 14, 15 తేదీలలో చీమకుర్తిలో జరగనున్నట్లు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్ తెలిపారు. మహాసభలకు సంబంధించిన వాల్ పోస్టర్లను పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులతో కలిసి శుక్రవారం స్థానిక సుందరయ్య భవన్ లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో హనీఫ్ మాట్లాడుతూ ప్రకాశం జిల్లా అభివృద్ధికి నిధులు కేటాయించాలని, జిల్లా సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. జిల్లాను వెనుకబడిన జిల్లాగా గుర్తించినట్లు ఇటీవల బడ్జెట్ సమావేశాల సందర్భంగా కేంద్రం ప్రకటన చేసింది తప్ప అభివృద్ధికి సంబంధించి ఆచరణలో ఎలాంటి నిధులు విడుదల చేయలేదని విమర్శించారు. ఇది పాలకుల దివాళకోరుతనానికి నిదర్శనమని పేర్కొన్నారు .జిల్లాలో రైతాంగ ఉద్యమాలు, కార్మిక పోరాటాలు ,వ్యవసాయ కార్మికుల స్థితిగతులపై పార్టీ జిల్లా మహాసభల్లో చర్చిస్తామని తెలిపారు .రైతులు, రైతు కూలీలు, కార్మికులు, విద్యార్థులు, యువజనులు అన్నీవర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై మహాసభల్లో సమగ్రంగా చర్చించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ప్రజా సమస్యలను ప్రస్తావిస్తూ, జిల్లా అభివృద్ధికి చర్యలు చేపట్టాలని కోరుతూ ఈనెల 8వ తేదీ నుండి 14వ తేదీ వరకు ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 15వ తేదీన తాహసిల్దార్ కార్యాలయాలు, జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా ఉంటుందని తెలిపారు. జిల్లా ఏర్పాటు అయ్యి ఇన్నేళ్లు కావస్తున్నా ఏ రంగంలోనూ అభివృద్ధికి నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తాగు, సాగునీటికి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. 28 ఏళ్లు గడిచినా వెలుగొండ ప్రాజెక్టు పూర్తి కాకపోవడం దుర్మార్గమన్నారు. నాలుగేళ్లలో పూర్తి కావలసిన ప్రాజెక్టుని పాలకులు అనేక సంవత్సరాలుగా నాన్చుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో మిగిలిన ప్రాజెక్టుల పరిస్థితి కూడా అలాగే ఉందన్నారు. పారిశ్రామిక అభివృద్ధి పూర్తిగా క్షీణించిందని తెలిపారు. దొనకొండ పారిశ్రామిక కారిడార్, కనిగిరి నిమ్జుల ఊసే లేదని వివరించారు. అభివృద్ధికి సంబంధించి ప్రతి విషయంలో ఎదురుచూపులే తప్ప పరిష్కారం లేదని తెలిపారు. గతంలో టిడిపి వాళ్లు ఏమి చేయలేదని ఐదేళ్లు వైసిపి వాళ్లు కాలయాపన చేశారని తెలిపారు. ఇప్పుడు సంకీర్ణ ప్రభుత్వం వాళ్ళ పరిస్థితి కూడా అలాగే కనిపిస్తుంది అన్నారు. వెలిగొండ ప్రాజెక్టు మరో రెండేళ్లు పడుతుందని ఇటీవల టిడిపికి చెందిన మంత్రులు తెలపడమే అందుకు సాక్షాత్కారమని వివరించారు. పాలకులు హామీలు ఇస్తున్నారు తప్ప అమలుకు చిత్తశుద్ధితో పనిచేయడం లేదని విమర్శించారు. ఇటీవల ప్రకటించిన కరువు మండలాలు జాబితాలో జిల్లాకు సంబంధించి ఒక్క మండలం కూడా లేకపోవడం దుర్మార్గం అన్నారు. జిల్లాలో 11 మండలాల్లో తీవ్ర వర్షాభావం ఉందని నివేదికలు చెబుతున్నప్పటికీ ఒక్క మండలం కూడా కరువు జాబితాలో చోటు సంపాదించకపోవడం పాలకుల వైఫల్యానికి నిదర్శనం అనితెలిపారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు,రైతులు,రైతుకూలీలు, యువకులు, విద్యార్థులు అందరూ కష్టాల్లో ఉన్నారని పేర్కొన్నారు. వారి సమస్యల మీద వారిని చైతన్యం చేసే దిశగా, ప్రజా సమస్యలు పరిష్కారానికి పోరాటాలు రూపొందించే విధంగా వచ్చే నెలలో జరిగే తమ పార్టీ మహాసభలు ఉంటాయని తెలిపారు. ఈ మహా సభలను జిల్లాలోని ప్రజలు ఆర్థికంగా,హార్దికంగా సహాయ, సహకారాలు అందించి విజయవంతం చేయాలని కోరారు. మహాసభల సందర్భంగా డిసెంబర్ 13వ తేదీన సాయంత్రం చీమకుర్తిలో భారీ ప్రదర్శన, బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 14 ,15 తేదీల్లో ప్రతినిధుల సభ ఉంటుందన్నారు. 13వ తేదీ జరిగే బహిరంగ సభకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు, రాష్ట్ర నాయకులు వై వెంకటేశ్వరరావు, కారుసాల సుబ్బరావమ్మ, కే ఉమామహేశ్వరరావు హాజరు కానున్నట్లు తెలిపారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జీవీ కొండారెడ్డి మాట్లాడుతూ ప్రజలు ఎంతో విశ్వాసంతో ప్రస్తుత ప్రభుత్వాన్ని అధికారంలోకి తెచ్చారని గుర్తు చేశారు. వారి విశ్వాసాన్ని నిలబెట్టుకునేలా పాలకుల చర్యలు కనిపించడం లేదన్నారు. రైతులు అతివృష్టి, అనావృష్టితో నష్టపోయారని, వారి ఉపశమనానికి ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోక పోవడం దారుణం అన్నారు. జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టులు ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదని చెప్పారు. రోడ్ల పరిస్థితి అలాగే ఉందన్నారు. నూతన పారిశ్రామిక విధానం ప్రకటించినప్పటికీ అది అమలుకు నోచుకోలేదన్నారు. దొనకొండ పారిశ్రామిక కారిడార్, కనిగిరి నిమ్జు, కొత్తపట్నం ఫిషింగ్ హార్బర్ నిర్మాణాలకు చర్యలు చేపట్టాలని కోరారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కంకణాల ఆంజనేయులు మాట్లాడుతూ గత మూడేళ్ల కాలంలో జరిగిన ప్రజా ఉద్యమాలను సమీక్షించి, రాబోయే రోజుల్లో చేపట్టబోయే ఉద్యమాల గురించి వచ్చే నెలలో జరిగే జిల్లా మహాసభలో చర్చిస్తామని తెలిపారు. విద్యా, వైద్యం, ప్రాజెక్టులు తోపాటు అన్ని వర్గాల ప్రజల సమస్యల మీద మహాసభల్లో చర్చించి తీర్మానాలు చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ఫ్లోరిన్ సమస్య అనేక మండలాల్లో తీవ్రంగా ఉందని, దాని పరిష్కారానికి పాలకులు చర్యలు చేపట్టాలని కోరారు .విలేకరుల సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పునాటి ఆంజనేయులు, చీకటి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# వేమిరెడ్డి దంపతులకు శుభాకాంక్షలు తెలిపిన సోమిరెడ్డి



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 1)

నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి దంపతులకు సర్వేపల్లి టీడీపీ సమన్వయకర్త సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు సభ్యురాలిగా నియమితులైన ప్రశాంతి రెడ్డితో పాటు పార్లమెంటులో పబ్లిక్ అండర్ టేకింగ్ కమిటీ, ఫైనాన్స్ కమిటీ, కన్సల్టేటివ్ కమిటీ ఫర్ ఎక్స్ టర్నల్ ఎఫైర్స్ సభ్యులుగా నియమితులైన ప్రభాకర్‌రెడ్డికి ఎమ్మెల్యే సోమిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.

# దీపం 2.0ను ప్రారంభించిన వై పాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్

## గూడూరి ఎరిక్షన్ బాబు





(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, నవంబర్ 1)

యర్రగొండపాలెం పట్టణంలోని చైతన్య నగర్‌లో ఉచిత వంటగ్యాస్ పంపిణీ పథకంలో భాగంగా మహిళలకు దీపావళి కానుకగా దీపం 2.0 కార్యక్రమాన్ని యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్‌బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా అర్హులైన మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్‌లను అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ మల్లికార్జున నాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు చేకూరి సుబ్బయ్య, తెలుగుదేశంపార్టీ నాయకులు చిట్యాల వెంగల్‌రెడ్డి, ఏగినాటి శీను, కామేపల్లె వెంకటేశ్వర్లు, కంచర్ల సత్యనారాయణ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# దీపం 2 పథకంలో సిలిండర్ల పంపిణీ



(షణ్ముఖ వెలుగు, వరదయ్యపాలెం, నవంబర్ 1)

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా దీపం-2 పథకం ప్రవేశపెట్టింది. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శ్రీకాకుళం జిల్లా ఇచ్చాపురంలో,ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఏలూరు జిల్లా,ఐఎస్ జగన్నాథపురంలో దీపం-2 పథకంను ప్రారంభించారు. తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్లు తడ మండలం రామాపురం, ప్రారంభకార్యక్రమంలో పాల్గొన్నారు. అందులో భాగంగా వరదయ్యపాలెం తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో తహశీల్దార్ రాజశేఖర్ అధ్యకతన సిలిండర్ పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ దీపావళి కానుక గా మహిళల సేవలో దీపం-2 అన్నారు. సూపర్ 6లో సంవత్సరానికి 3 సిలిండర్ ఉచితం అన్నారు. లబ్ధిదారులు మార్చి 31, 2024లోపు ఎప్పుడైనా బుకింగ్ చేసుకుని మొదటి సిలిండర్ పొందవచ్చు 5 నెలలు సమయం ఉన్నందున ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఎలాంటి పిర్యాదులు సందేహాలు ఉన్న 1967 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేయవచ్చన్నారు.లేనిచో ప్రజా సమస్యల పరిష్కార వేదిక లేదా గ్రామ వార్డు సచివాలయాలలో సంప్రదించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ ఎంపీడీవో ప్రసాద్, డిప్యూటీ తహశీల్దార్ వెంకటసుబ్బయ్య, జడ్పిటిసి కె వెంకటేశ్వర్లు, టీడీపీ మండల అధ్యక్షుడు యుగంధర్‌రెడ్డి, క్లస్టర్ ఇంచార్జి నిర్మల్ కుమార్, ముని భూషణమ్మ, లక్ష్మీ భారత్ గ్యాస్ ఏజెన్సీ వెంకటేశ్, టీడీపీ నాయకులు జయచంద్ర నాయుడు, శ్రీనివాసులు నాయుడు, ఐటీడీపి అడ్వకేట్ శంకర్, జనసేన తడ శీను, బీజేపీ నేత గుత్తి త్యాగరాజు, సురేశ్‌రెడ్డి, సుదర్శనం రెడ్డి, మోహన్ నాయుడు, వెలుగు సీసీ సుబ్రహ్మణ్యం, డ్వాక్రా సంఘం మహిళలు, తదితరులు, పాల్గొన్నారు.

# ఎన్ని అవాంతరాలు వచ్చినా ఒకటో తేదీనే పింఛన్లు పంపిణీ

## మాచర్ల ఎమ్మెల్యే జూలకటి బ్రహ్మానందరెడ్డి



(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, నవంబర్ 1)

ఎన్ని అవాంతరాలు ఎదురైనా ఒకటవ తేదీనే సామాజిక పెన్షన్లు అందించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని మాచర్ల శాసనసభ్యులు జూలకటి బ్రహ్మానందరెడ్డి తెలిపారు. శుక్రవారం మాచర్ల పట్టణంలోని 15,17 వార్డులలో సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని అర్హులైన వృద్ధులకు వికలాంగులకు సామాజిక పెన్షన్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎన్డీఏ కూటమి అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి వృద్ధులను అడిగి తెలుసుకున్నారు. పురపాలక సంఘ పరిధిలో వార్డుల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఇంటి వద్దకే సామాజిక పెన్షన్లు అందించటం ఎన్డీఏ కూటమి ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నప్పటికీ సవాళ్లు ఎదురవుతున్నప్పటికీ నిర్దేశించుకున్న లక్ష్యాలను అధిగమించడంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభివృద్ధి చెందిన దేశాలతో నవ్యాంధ్రప్రదేశ్ పోటీ పడుతుందని ఆయన అన్నారు. సూపర్ సిక్స్ పథకాలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రజల అభిమానాలను ఎన్డీఏ ప్రభుత్వం చూరగొంటుందని అన్నారు.

# వేమిరెడ్డి దంపతులను సన్మానించిన కట్టా వెంకట రమణారెడ్డి



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 1)

కేంద్ర విదేశీ వ్యవహారాల శాఖ కన్సల్టెన్సీ సభ్యులు, నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి,తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు మెంబర్ కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంత్‌రెడ్డి దంపతులను తెలుగుదేశం పార్టీ నాయకులు కట్టా వెంకటరమణారెడ్డి ఘనంగా సన్మానించారు. నెల్లూరు నగరంలోని వేమిరెడ్డి దంపతుల నివాసంలో గురువారం వారికి జరిగిన సన్మాన కార్యక్రమంలో కట్టా వెంకటరమణారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కట్టా వెంకటరమణారెడ్డి వేమిరెడ్డి దంపతులకు శాలువాలు కప్పి పుష్ప గుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కట్టా వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ కోట్లాది రూపాయలు వెచ్చించి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ప్రశాంతి రెడ్డి దంపతులకు తెలుగుదేశం పార్టీ సముచిత స్థానం ఇవ్వడంతో పాటు దేవదేవుని సేవ చేసుకొని అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీలకు అతీతంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న వేమిరెడ్డి దంపతులు జిల్లా ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్నారని కొనియాడారు. అనంతరం సూళ్లూరుపేట పట్టణంలోని ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ నివాసంలో ఎమ్మెల్యే విజయ శ్రీ దంపతులను మర్యాదపూర్వకంగా కలిసి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారికి శాలువాలు కప్పి, పుష్పగుచ్చాలు అందజేసి సన్మానించారు. సూళ్లూరుపేట శ్రీ చెంగాలమ్మ ఆలయంలో వేమిరెడ్డి దంపతులు నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో నెల్లూరు కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్‌ను టిడిపి నేత కట్టా వెంకటరమణారెడ్డి ఘనంగా సత్కరించారు. ఆయన రూప్ కుమార్ యాదవ్‌కు శాలవాలు కప్పి, పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీ

## ఎస్ఐ మాధవరావు



(షణ్ముఖ వెలుగు, హనుమంతుడుపాడు, నవంబర్ 1)

మండలంలో ఎస్ఐ మాధవరావు ఆధ్వర్యంలో వేములపాడు క్రాస్ రోడ్డు వద్ద డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీ నిర్వహించారు. మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరంపలు ద్విచక్ర వాహనాలు ఆటో తదితర వాహనాలను తనిఖీ చేసి సరైన పత్రాలు లేని వాహనాల మీద కేసులు నమోదు చేశారు. లైసెన్సులు లేకుండా వాహనాలు నడిపితే తగిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రతి ఒక్కరూ వాహనాలు నడిపే సమయంలో సరైన పత్రాలు కలిగి ఉండాలని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెంట్ ధరించాలని సూచించారు. ఈ తనిఖీల్లో ఎస్ఐ వెంట స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# సీసీ రోడ్లు, సైడ్ డ్రైయిన్ పనులు నాణ్యతతో పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 1)

జిల్లాలో పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన సిసి రోడ్లు, సైడ్ డ్రెయిన్ పనులు ఈ సంవత్సరం డిసెంబర్ నెలాఖరు నాటికి నాణ్యతతో పూర్తీ చేసేలా ప్రత్యేక శ్రద్ధ చూపాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా డ్వామా, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, డ్వామా, పంచాయతీ రాజ్, ఆర్.డబ్ల్యూ.ఎస్ ఇంజనీరింగ్ అధికారులతో సమావేశమై 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఉపాధి హామీ పథకం కింద పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా మంజూరైన 1140 కొత్త పనుల పురోగతిపై మండలాల వారీగా సమీక్షించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన సిసి రోడ్లు, సైడ్ డ్రైన్స్ ఈ సంవత్సరం డిసెంబర్ నెలాఖరు నాటికి పూర్తీ చేసేలా ప్రత్యేక శ్రద్ధ చూపాలని స్పష్టం చేసారు. ఈ పనులకు సంబంధించి మ్యాపింగ్ ప్రక్రియ రెండు రోజుల్లో పూర్తీ చేయాలని జిల్లా కలెక్టర్, అధికారులను ఆదేశించారు. ఒంగోలు, దర్శి, ఎస్ఎన్ పాడు నియోజక వర్గాల పరిధిలోని మండలాల్లో చాలా వరకు పనులు ప్రారంభం కాలేదని, ప్రారంభం కాని పనులన్నీ వారం రోజుల్లో మొదలుపెట్టాలన్నారు. మండలాల వారీగా పనులకు సంబంధించి వారం వారం లక్ష్యాలను నిర్దేశించుకొని ఈ సంవత్సరం డిసెంబర్ నెలాఖరు నాటికి పూర్తీ చేసేలా ప్రణాళికలు రూపొందించుకోవాలని జిల్లా కలెక్టర్, ఏఈలను ఆదేశించారు. ఇసుక సరఫరాకు సంబంధించి ఏవైనా సమస్యలుంటే ముందుగానే తెలపాలన్నారు. జరిగిన పనులకు సంబంధించి బిల్లులు ఎప్పటికప్పుడు ఆన్ లైన్‌లో అప్ లోడ్ చేయాలని జిల్లా కలెక్టర్, ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డ్వామా పిడి జోసఫ్ కుమార్, పంచాయతీ రాజ ఎస్.ఈ బ్రహ్మయ్య, పంచాయతీ రాజ్, ఆర్.డబ్ల్యూఎస్ శాఖల ఈ.ఈ లు, డి.ఈ లు, ఏఈలు, తదితరులు పాల్గొన్నారు.



On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

## అమరజీవి ప్రాణత్యాగం...మన ఆంధ్రరాష్ట్రం

### నెల్లూరులో అమరజీవి శ్రీపొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన మంత్రి నారాయణ







(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 1)
అమరజీవి ప్రాణత్యాగం..మన ఆంధ్రరాష్ట్ర మని...రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖామంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తెలిపారు. ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని నెల్లూరులోని ఆత్మకూరు బస్టాండ్ వద్ద ఉన్న అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు విగ్రహానికి మంత్రి నారాయణ పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా పొట్టి శ్రీరాములు రాష్ట్రానికి చేసిన సేవలను కొనియాడారు.

## గంధ మహోత్సవంలో ఎమ్మెల్సీ పర్వతరెడ్డి





(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 1)
నెల్లూరు 52వ డివిజన్‌లో మోదీ షావలి దర్గా గంధ మహోత్సవానికి హాజరై, ఆశీస్సులు అందుకున్నారు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్చార్జ్, ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి. వివరాలు..నెల్లూరు 52వ డివిజన్ రంగనాయకులపేట మోదీ షావలి దర్గా గంధ మహోత్సవానికి..వైసీపీ సీనియర్ నాయకులు మా భాషా, రమేష్ తదితర స్థానిక నాయకుల ఆహ్వానం మేరకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్చార్జ్,ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు జరిపి.. బాబా ఆశీస్సులు అందుకున్నారు. ప్రజలందరూ సుఖశాంతులతో సుభిక్షంగా ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, మత పెద్దలు పాల్గొన్నారు.

# నగర ప్రజల సమస్యలు పరిష్కరించాలి

### ఒంగోలు డిఆర్ఓ ఓబులేసుకు సిపిఐ నాయకులు వినతి

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 1)
ఒంగోలు డిఆర్ఓ ఓబులేసుకు భారత కమ్యూనిస్టు పార్టీ,సిపిఐ ఒంగోలు నగర సమితి వినత పత్రం అందజేశారు. ఒంగోలు నగరపాలక సంస్థగా 2012 సంవత్సరములో ఏర్పాటు చేయబడింది. నగరపాలక సంస్థగా ఏర్పాటు అయిన తరువాత మౌళిక సదుపాయాలు బాగుంటాయని నగరవాసులు భావించారు. కానీ నగర ప్రజల సమస్యలు తీరకపోగా ఎక్కువ అయినవి. కొన్ని ప్రధాన సమస్యలను మీ దృష్టికి తీసుకొని వస్తున్నామన్నారు. యం.ఆర్.ఓ.ని నియమించాలి :- ఒంగోలు మండలం రూరల్, అర్బన్ మండలములుగా జి.ఓ. నెం.358ని తేది. 27. 07. 2023న ప్రకటించారు. అర్బన్, రూరల్ మండలాలకు కొంతమంది సిబ్బందిని కూడా నియమించారు. నేటికి కూడా ప్రత్యేకంగా అర్బన్ ,రూరల్ మండలాలకు ఒకరే పనిచేయుచున్నారు. కనుక వెంటనే ఒంగోలుకు రెండవ తహశీల్దార్‌లను కేటాయించేదానికి చర్యలు తీసుకోవాలన్నారు. నగర పరిధిలోని 39, 40, 41, 42 డివిజన్లు సంతనూతలపాడు మండల పరిధిలో ఉన్నందున నగర పాలకసంస్థ పనిలో ఇబ్బందిగాను, భూ ఆక్రమణదారులపై చర్యలలో అలసత్వం ఏర్పడుచున్నది. కావున ఒంగోలు నగర పాలకసంస్థను ఒకే మండల పరిధిలోనికి వచ్చులాగున చర్యలు తీసుకొనవలసినదిగా కోరారు.

**పోతురాజు కాలువ ఆధునీకరణ**

ఒంగోలు నగరమునకు ఉత్తరం వైపున 16 కి.మీ పొడవున పోతురాజు కాలువ ఉన్నది నగరంలో 25 శివారు కాలనీలు కాలవకు రెండు వైపులా ఉన్నవి. చిన్నపాటి వర్షం వచ్చినా కాలనీలకు ముంపు ప్రమాదము ఏర్పడుచున్నది. పోతురాజు కాలువ ఆధునీకరణ కొరకు 90 కోట్ల రూపాయలతో గత ప్రభుత్వం పనులు ప్రారంభించి అసంపూర్ణముగా వదిలిపెట్టినది. కాలువను సర్వే చేయకుండా చేసిన పనిని కూడా కాంట్రాక్టర్ తన ఇష్టానుసారం చేసినాడు. తమరు పోతురాజు కాలువ ఆధునీకరణపై పనులలో జరిగిన అవకతవకలను విచారించి, అవినీతిపై చర్యలు చేపట్టి, పోతురాజు కాలువ ఆధునీకరణను వేగవంతం చేయాలని కోరారు. **3. డ్రైనేజీ వ్యవస్థ :-** ఒంగోలు మున్సిపాలిటీగా ఉన్నప్పుడు 50 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన డ్రైనేజీ వ్యవస్థ



ఇప్పటి వరకు కొనసాగుచున్నది. డ్రైనేజీ వ్యవస్థను అభివృద్ధి చేయవలసినదిగా కోరుతున్నట్లు తెలిపారు. 4. పారిశుద్ధ్యం :- ఒంగోలు నగరం 2.5 లక్షల మంది ప్రజలతో, 65 శివారు కాలనీలతోటి విస్తరించిందన్నారు. నగరంలో ప్రస్తుతం పారిశుధ్య కార్మికుల సంఖ్య తక్కువగా ఉన్నది. కనుక పారిశుధ్య కార్మికులను నగర అభివృద్ధికి తగినట్లుగా పెంచాలి. ఉన్నటువంటి పారిశుధ్య కార్మికులను ఇతర పనులలోకి పంపడం నిలుపుదల చేయాలని కోరారు.

**టిడ్కో గృహ సముదాయం**

ఒంగోలు నగరంలోని నివశించే పేద ప్రజలకు నివాసయోగ్యమైన గృహాలు నిర్మించి ఇవ్వాలని ప్రారంభించిన టిడ్కో ఇండ్ల నిర్మాణము ఇప్పటికీ అసంపూర్ణంగా ఉన్నది. టిడ్కో గృహ సముదాయాలను వెంటనే పూర్తి చేసి అర్హులైన లబ్ధిదారులకు అందేలా తగు చర్యలు తీసుకోవలెను. అర్హులైన పేదలందరికి కూడా నివాస స్థలములను అందజేయాలని కోరారు.

**మంచినీటి సమస్య :**

ఒంగోలు నగర ప్రజలకు కావలసిన మంచినీరు అందించాలని గతంలో 8 ఓవర్ ట్యాంకులు నిర్మించ తలపెట్టారు. కొన్ని అసంపూర్తిగా ఉన్న కారణంగా నగర ప్రజలు ముఖ్యంగా శివారు కాలనీవాసులు మంచినీటి సమస్యను ఎదుర్కొనుచున్నారు. నగర పరిధిలోని పేర్నమిట్ట మరియు పెళ్ళూరు, కొప్పోలు చెరువులను ఆధునీకరించి, నగర ప్రజలకు మంచినీటి ఇబ్బందులను తొలగించుటకు చర్యలు చేపట్టాలని కోరారు.

**రోడ్లు, పారిశుద్ధ్యం :**

ఒంగోలు నగర చుట్టూ 80కి పైగా శివారు కాలనీలు ఉన్నావి. కానీ సరైన రోడ్లు లేవు. తమరు కలుగజేసుకొని శివారు ప్రాంత కాలనీలకు రోడ్లు మరియు మంచినీటి పైపు లైన్లు ఏర్పాటు చేయాలని, నగర అవసరములకు తగిన విధముగా పారిశుద్ధ్య కార్మికులను నియమించాలని కోరారు.

**ఆక్రమణల పై చర్యలు :**

ఒంగోలు నగర పరిధిలో ఉన్న వాగులు, కుంటలు, డొంకలు, సత్రాలు ఇష్టానుసారం ఆక్రమణలు జరిగాయి. ప్రధానంగా ఆకంతో వాగు, పేర్నమిట్ట ప్రతిభా కాలేజీ ఎదురుగా ఉన్న బంగారయ్య వాగు, మంగమ్మ కాలేజీ సెంటరు నుండి ప్రగతి భవనం వరకు ఉన్న నేషనల్ హైవే వారు సర్వీసు రోడ్డు ప్రక్కన వదిలిన స్థలం ఆక్రమణలకు గురి అయినవి. దీనిని తమరు పరిశీలన చేసి తగు చర్యలు చేపట్టండన్నారు. నగర పరిధిలోని నాగార్జునసాగర్ కాలువలు సైతం ఆక్రమించుకొనుట జరిగినది. పరిశీలన చేసి, బాధ్యులపై చర్యలు తీసుకొనవలసినదిగా కోరారు.

**సిటీ బస్సులు :**

ఒంగోలు నగర ప్రజల అవసరముల రీత్యా 2014 దసరా పండుగనాడు సిటీ బస్సులను ప్రవేశపెట్టి సక్రమమయిన పద్ధతిలో నిర్వహించకుండా వాటిని నిలుపుదల చేసిననారు. తమరు నగరంలో నివశించే పేద ప్రజలను దృష్టిలో ఉంచుకొని సిటీ బస్సులను ప్రవేశ పెట్టవలసినదిగా కోరారు.

**స్మశానాలు :**

ఒంగోలు నగర పరిధిలో మూడు ప్రధాన స్మశానాలు మాత్రమే ఉన్నవి. రైలు కట్టకు తూర్పు వైపున, మంగమూరు డొంక మర్రిచెట్టు సెంటరులోను, ఉడ్ కాంప్లెక్స్కు ఉత్తరం వైపున నూతనంగా స్మశానాలు ఏర్పాటు చేయాలని, వాటితోపాటు డిపో దగ్గర ఉన్న స్మశానంలోని గ్యాస్ క్రిమిటోరియం వెంటనే ప్రారంభించడానికి చర్యలు చేపట్టాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో ఉప్పుటూరి ప్రకాష్ రావు, సర్దార్, అజయ్, తదితరులు ఉన్నారు.

## డిప్యూటి సిఎం బాటలో సగర్వంగా నడుస్తాం

### కిషోర్ గునుకుల

### జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 1)
ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని శుక్రవారం ఆ పార్టీ నేతలు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆత్మకూరు బస్టాండ్ వద్దనున్న అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్,నగర అధ్యక్షులు దుగ్గిశెట్టి సుజయ్ బాబు,రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కొట్టే వెంకటేశ్వర్లు,జిల్లా సంయుక్త కార్యదర్శి ప్రశాంత్ గౌడ్, నగర ప్రధాన కార్యదర్శి శనివారపు అజయ్ బాబు,నెల్లూరు నగర నాయకులు లాలూ , శశాంక్,వర్షన్ తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...తెలుగు వారికి ప్రత్యేక రాష్ట్రం కావాలని నిరాహార దీక్ష చేపట్టి ఆశువులు బాసి భాషా యుక్త రాష్ట్రాల ఏర్పాటుకు నాంది పలికి అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు ని స్మరిస్తూ తెలుగు ప్రజలందరికీ ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా జనసేన పార్టీ తరపున శు భాకాంక్షలు తెలిపారు జనసేన నాయకులు. పదిమందికి మంచి చేసే విషయంలో ఎంత మొండిగా వ్యవహరించైనా సాధించి తీరుతారని శ్రీ పొట్టి శ్రీరాములు చాటి చెప్పి మహ పురుషునిగా నిలిచారు. స్వాతంత్ర ఉద్యమం లో సైతం అనే మూడుసార్లు జైలుకు వెళ్లి స్వాతంత్ర సమరంలో ముఖ్యపాత్ర వహించారు. విలాసాలలను తృణ ప్రాయంగా వదిలేసి సత్యం,అహింస మార్గాలుగా గాంధీజీ బాటలో నడిచిన మహా పురుషుడు శ్రీ రాములు అని కొనియాడారు. హరిజనులకు దేవాలయాల్లో ప్రవేశానికి సైతం వారు అనేక ఉద్యమాలు చేశారు. అటువంటి మహాపురుషుల బాటలో నడుస్తూ ప్రజల పక్షాన పోరాడుతున్న జనసేన పార్టీ అధ్యక్షులు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ బాటలో నడుస్తున్నందుకు సగర్వంగా భావిస్తున్నామన్నారు. సమాజానికి మేలు చేసే విషయంలో ఎంత దూరం అయిన ఎదురు తిరిగే ప్రసక్తే లేదని తెలుపుతూ తెలుగు ప్రజలకు ఆంధ్ర రాష్ట్ర అవతరణ శుభాకాంక్షలు తెలుపుతూ... రాష్ట్ర సాధనకు అసువులు బాసిన అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములుకి ఘన నివాళులు తెలుపుతున్నామన్నారు.



## మండలంలో బెల్ట్ షాపులు నిర్వహించకూడదు

### సిఐ అజయ్ కుమార్







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 1)
ఒంగోలు తాలూకా పరిధిలోని త్రోగుంట కరవది దేవరంపాడు ఉలిచి గుండాయపాలెం గ్రామాలను సందర్శించి అక్కడ గతంలో బెల్ట్ షాపులు నిర్వహించే వారి షాపులను తనిఖీ చేశారు. మండలంలో ఎక్కడా బెల్ట్ షాపులు నిర్వహించకూడదని, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించకూడదని, సిఐ అజయ్ కుమార్ తెలిపారు. తనిఖీల్లో మహిళా ఎస్ఐ అనిత, సిబ్బంది పాల్గొన్నారు.

## నగర సుందరీకీకరణ పనులు పరిశీలించిన కమిషనర్ కోడూరు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 1)
ఒంగోలు నగర సుందరీకరణ పనులలో భాగంగా నగరంలో గల డివైడర్ల మధ్యలో మొక్కలు, అలానే డివైడర్లకు రంగులు, పెయింటింగ్ పనులను ఒంగోలు నగరపాలక కమిషనర్ కోడూరు వెంకటేశ్వరరావు పరిశీలించారు. ఇందులో భాగంగా సంఘమిత్ర హాస్పిటల్ జంక్షన్ వద్ద గల కాసు బ్రంహానందరెడ్డి విగ్రహం నుండి ప్రకాశం భవన్ జిల్లా కలెక్టర్ ఆఫీస్ వరకు డివైడర్లకు జరుగుచున్న సుందరీకరణ పనులను కమిషనర్ కె.వెంకటేశ్వరరావు పరిశీలించి కాంట్రాక్టర్‌కు తగు సూచనలు ఇచ్చారు. నగరంలోని మెయిన్ రోడ్లో గల డివైడర్లకు కూడా అతి త్వరలో మరింత సుందరంగా తీర్చి దిద్దుతామని కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ కమిషనర్‌తో పాటు మునిసిపల్ ఇంజనీర్, డీఈ, నగరపాలక సిబ్బంది పాల్గొన్నారు.







## 42వ డివిజన్ వైసీపీ నాయకులు అబ్దుల్ మస్తాన్‌కి మెరుగైన వైద్యం అందించాలి



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 1)
వై సి పి నెల్లూరు నగర నియోజకవర్గ ఇంచార్జ్ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి 42 డివిజన్ వైసిపి నాయకులు అబ్దుల్ మస్తాన్‌ని మెరుగైన వైద్యం కోసం నెల్లూరు ఎనల్ హాస్పిటల్లో అడ్మిట్ చేసి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు. ఈ సందర్భంగా అబ్దుల్ మస్తాన్‌కు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పూర్తి అండగా ఉంటుందని ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి భరోసా కల్పించారు.

# ఫ్రెండ్స్ క్లబ్ తాత బద్రి ఆధ్వర్యంలో నరకాసుర వధ









(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 1)

నగరంలోని సి.వి.యన్. రీడింగ్ రూమ్ వద్ద గల పొట్టి శ్రీరాముల విగ్రహం వద్ద ఒంగోలు ఫ్రెండ్స్ క్లబ్ తాత బద్రి ఆధ్వర్యంలో నిర్వహించిన నరకాసుర వధ కార్యక్రమం ప్రజల హర్షధ్వానాల నడుమ నయనానందకరంగా జరిగింది. ఈ సందర్భంగా నిర్వాహకులు బాణాసంచాతో తయారు చేసినటువంటి సుమారు 39 అడుగుల నరకాసుని విగ్రహాన్ని తీసుకుని వచ్చి నరకాసుర వధని వందలాదిగా తరలివచ్చిన ప్రజల సమక్షంలో వేడుకగా జరిపించారు. కార్యక్రమంలో భాగంగా సత్యభామ వేషధారణ వేసిన చిన్నారి నరకాసుర బొమ్మ మీదకి బాణాన్ని వదలగా బాణాసంచా వెలుగులతో ఆ ప్రాంతమంతా సరికొత్త పండుగ శోభను సంతరించుకుంది. చెడు పై మంచి ఎప్పుడూ విజయం సాధిస్తుందనీ చిహ్నంగా గత 13 సంవత్సరాల నుండి ఈ కార్యక్రమాన్ని జరిపిస్తున్నామని,దీపావళి పండుగ ప్రతి ఒక్కరి జీవితంలో ఉన్నటువంటి చీకట్లని పారద్రోలి నూతన తెలుగులను నింపాలని ఈ సందర్భంగా నిర్వాహకులు తెలియజేశారు. కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రజలను విశేషంగా అలరించాయి.

## నవంబర్ 24న పొదిలిలో అఖిల గాండ్ల తెలికుల సంక్షేమ సంఘం కార్తీక వనభోజనం మహోత్సవం



(షణ్ముఖ వెలుగు, పొదిలి, నవంబర్ 1)

పొదిలి పట్టణంలోని స్థానిక ఎన్జీవో హోం లో పొదిలి యూనిట్ గాండ్ల సంక్షేమ సంఘం అధ్యక్షులు చిటెంశెట్టి వెంకట కృష్ణారావు అధ్యక్షతన కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశం నందు నవంబర్ 24వ తేదీ ఆదివారం గాండ్ల సంక్షేమ సంఘం పొదిలి యూనిట్ ఆధ్వర్యంలో కార్తీక వనభోజనం మహోత్సవం పొదిలి పట్టణంలోని గోశాలలో జరుపుటకు కార్యవర్గ సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానించారు. గాండ్ల సంక్షేమ సంఘం క్యాలెండరు నందు అందరూ నమోదు చేసుకోవాలని కోరడమైనది. ఈ సందర్భంగా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి చిట్టింశెట్టి వెంకట కృష్ణారావు, దాసరి గురుస్వామి మాట్లాడుతూ నవంబరు నవంబర్ 24వ తేదీ ఆదివారం జరిగే కార్తీక వనభోజనం మహోత్సవ కార్యక్రమంలో ప్రకాశం జిల్లాలోని గాండ్ల సామాజిక వర్గ ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో శివ పార్వతుల కళ్యాణం మరియు వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడునని తెలిపారు. ఈ కార్యవర్గ సమావేశంలో చిట్టెంశెట్టి వెంకట సుబ్బారావు, గుంటిక కృష్ణ ,బట్టు రామారావు, బట్టు పిచ్చయ్య, వరికుంట్ల వెంకటేశ్వర్లు ( టిడిపి), ఏరువ వెంకటరామయ్య, చిట్టెంశెట్టి ప్రభాకరు, శ్రీనివాసులు, శేషగిరి, శివయ్య, వరికుంట్ల బంకు వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు, చిన్న సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి ఎమ్మెల్యే సోమిరెడ్డి నివాళులు



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 1)

మనుబోలు మండల పరిషత్ కార్యాలయంలో ఆంధ్రరాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా మనుబోలు మండల పరిషత్ కార్యాలయంలో అమరజీవి పొట్టిశ్రీరాములు చిత్రపటానికి సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి నివాళులర్పించారు. తెలుగు మాట్లాడే వారి కోసం ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు పోరాడి ప్రాణత్యాగం చేసిన అమరజీవి గొప్పతనాన్ని గుర్తుచేశారు. అమరజీవి పొట్టిశ్రీరాములు మన నెల్లూరు జిల్లాకు చెందిన వారు కావడం గర్వకారణమని చంద్రమోహన్‌రెడ్డి కొనియాడారు.

## విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం ప్రజలకు శాపం

(షణ్ముఖ వెలుగు, వరదయ్యపాలెం, నవంబర్ 1)

వరదయ్యపాలెం మండలం బత్తులవల్లం పంచాయతీ రాచకండ్రిగ (కేపీవీ పురం) లో విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్య వైఖరిపై ప్రజలు నిరసన వ్యక్తం చేస్తూ ఆందోళన చేపట్టారు. శ్రీకాళహస్తి, తడ రహదారిపై బైఠాయించి కరెంట్ సమస్య డ్రైనేజీ సమస్య పరిష్కరించాలని నినాదాలు చేశారు. గ్రామంలో ట్రాన్స్ ఫార్మర్ నుంచి లో ఓల్టేజ్ కారణంగా కరెంట్ సక్రమంగా పంపిణీ కావడం లేదని ఆవేదన చెందారు. లో ఓల్టేజ్ వల్ల ఫ్యాన్లు ఫ్రిజ్ లు కాలిపోతున్నయని ఆగ్రహం వ్యక్తం చేశారు. అదేవిధంగా రాంచకండి గ్రామంలో గత కొన్ని సంవత్సరముల డ్రైనేజీ కాలువల సమస్య ఉందని మీడియా కు గ్రామస్తులు విన్నవించుకున్నారు. అంతేకాక అపార్ట్ మెంట్ల నుంచి మురుగునీరు రాత్రివేళల్లో రహదారులు వీధుల్లో వదిలేస్తుండటంతో దుర్వాసన భరించ లేకపోతున్నమని, దీనివల్ల దోమలు వృద్ధి చెంది ప్రజలు విషజ్వరాలు రోగాల బారిన పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.తమ సమస్య పరిష్కరించేవరకు ఆందోళన విరమించబోమని అన్నారు.విద్యుత్ శాఖ అధికారులకు ఎన్నో రోజులుగా మొర పెట్టుకున్నా పట్టించుకోవడం లేదని తెలిపారు. అనంతరం శ్రీసిటీ ఎస్సై హరి ప్రసాద్ అక్కడకు చేరుకుని సంబంధిత అధికారులు దృష్టికి తీసుకెళ్ళి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో వారు ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు తడ చెల్లయ్య, కొమ్మల వేణు, షణ్ముగం, సుధాకర్ రమణయ్య, వెంకటరమణ, గ్రామస్తులు పాల్గొన్నారు.






## నేడు చేజర్లలో ఆనం రామనారాయణరెడ్డి పర్యటన



(షణ్ముఖ వెలుగు, చేజర్ల, నవంబర్ 1)

ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సూచనలతో దీర్ఘకాలంగా మరమ్మతులకు నోచుకోని గుంతలమయమైన ఆర్‌అండ్‌బీ రహదారులకు తక్షణమే మరమ్మత్తుల (గుంతల రహిత ఆంధ్రప్రదేశ్) కార్యక్రమంలో భాగంగా శనివారం చేజర్ల మండలం మాముడూరు గ్రామం వద్ద సంగం–విరువూరు– కులువాయి రోడ్డులో 6/0 కిలోమీటర్ వద్ద రోడ్డు మరమ్మతుల పనులను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి సమక్షంలో ప్రారంభిస్తారు. స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, మీడియా మిత్రులు తప్పక పాల్గొనాలని కోరారు.

## ఉలవపాడు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, నవంబర్ 1)

మండల కేంద్రమైన ఉలవపాడు ప్రభుత్వ జూనియర్ కాలేజ్ శుక్రవారం కాలేజీ ప్రిన్సిపాల్ గారపాటి గోపీచంద్ ప్రకాష్ ఆధ్వర్యంలో ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రపంచానికి తెలుగు జాతి పౌరుషాన్ని చాటిచెప్పిన విశిష్టమూర్తి శ్రీ పొట్టి శ్రీరాములు ఎంతమంది మహనీయులు మహానుభావులు స్వాతంత్ర్య విషయంలో ఎంతో కష్టపడ్డారు అలాంటి వారిలో శ్రీ పొట్టి శ్రీరాములు ఒకరు. తెలుగు రాష్ట్రం కోసం అనేక త్యాగాలు చేసిన వారిలో శ్రీ పొట్టి శ్రీరాములు ఒకరు. ఉమ్మడి మద్రాస్ నుండి విడిపోయి 1953 అక్టోబర్ 1 న ఆంధ్ర రాష్ట్రం అవతరించింది. ఆ తర్వాత 1956 నవంబర్ 1న హైదరాబాదులో విలీనం కావడంతో ఆంధ్రప్రదేశ్ ఏర్పడిందని ఆంధ్ర రాష్ట్ర కోసం శ్రీ పొట్టి శ్రీరాములు చేసిన ప్రాణత్యాగం మరవలేనిదని ఆయన వివరించారు అనంతరం ఆయన పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గారపాటి గోపీచంద్ ప్రకాష్, కళాశాల అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉచిత గ్యాస్ ను సద్వినియోగం చేసుకోండి







(షణ్ముఖ వెలుగు, పొదిలి, నవంబర్ 1)

రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాల్లో ఒకటి మహిళలకు ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితం. ఆ పథకాన్ని దీపావళి పండుగను పురస్కరించుకుని రాష్ట్ర ముఖ్యమంత్రి శుక్రవారం శ్రీకాకుళం జిల్లాలో ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులు, మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆదేశాలతో పొదిలి తహశీల్దార్ కార్యాలయంలో శుక్రవారం తహశీల్దార్ యం వి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో స్థానిక టీడీపీ నాయకులు, గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకుల సమక్షంలో లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను అందించేందుకు ముందుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఖజానా పరిస్థితులను చూసుకుని ఒక్కొక్కటిగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్‌కళ్యాణ్‌లు పథకాలను ప్రజలకు అందిస్తున్నారన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటిని నెరవేరుస్తారన్నారు. సంక్రాంతి పండుగ లోపు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకం కూడా ఇచ్చేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారని తెలిపారు. పేదలు ఎప్పుడూ టీడీపీ పార్టీకి అండగా నిలిచారని, అటువంటి పేదల కష్టాలను చూసిన కూటమి ప్రభుత్వం వారి కష్టాలను రూపుమాపేందుకు అనుక్షణం తపిస్తుందన్నారు. అనంతరం దీపం 2 పథకం కింద పలువురికి గ్యాస్ సిలిండర్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల, పట్టణ పార్టీ అధ్యక్షులు మీగడ ఓబుల్‌రెడ్డి, ముల్లా ఖుద్దూస్, మాజీ సర్పంచ్ కాటూరి నారాయణ ప్రతాప్ (చినబాబు), టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్, మాజీ ఫుడ్ కార్పొరేషన్ మెంబర్ డాక్టర్ స్వర్ణ గీత, మాజీ శివాలయం ట్రస్టు బోర్డు ఛైర్మన్ సామంతపూడి నాగేశ్వరరావు, ముస్లిం మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు షేక్ రసూల్ మహమ్మద్, పొదిలి మండల తెలుగు యువత అధ్యక్షులు పోపూరి నరేష్‌బాబు, మండల ప్రధాన కార్యదర్శి కాటూరి శ్రీను, లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ఎం భాష, జిల్లా కార్యదర్శి యర్రంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, ఎస్సీ సెల్ నగర పంచాయతీ అధ్యక్షులు, మాజీ వార్డు సభ్యులు జ్యోతి మల్లికార్జున, మాజీ వైస్ సర్పంచ్ షేక్ జిలాని, మహిళా నాయకురాళ్ళు సోమిశెట్టి శ్రీదేవి, షేక్ షహనాజ్, మెహరున్నీసా, ఇతర టీడీపీ నాయకులు, కార్యకర్తలు, రెవిన్యూ సిబ్బంది, స్థానిక కరుణ ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ ప్రతినిధి ముల్లా మునీర్, ఇతర సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు.




